ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఏలూరు
జిల్లా వార్తలు
5
ఆదివారం 2 నవంబరు 2025



నరశింహారావుపాలెంలో పెన్షన్లు పంపిణీ చేస్తున్న మంత్రి పార్థసారథి

పేదలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు గొప్ప వరం

» మంత్రి పార్థసారథి

చాట్రాయి, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పథకం పేద వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు గొప్పవరమని నూజివీడు ఎమ్మెల్యే, గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. చాట్రాయి మండలం నరశింహారావుపాలెంలో శనివారం మంత్రి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ నగదు అందజేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2.60 లక్షల మందికి రూ.113 కోట్లు, చాట్రాయి మండలంలో 8,305 మందికి రూ.3.52 కోట్లు ప్రతి నెల ఒకటో తారీఖున పింఛన్లు అందిస్తున్నామని అన్నారు. గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపనలు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసి, టీడీపీ అనుబంధ కమిటీల సభ్యులతో మంత్రి సమావేశం అయ్యారు. మండల టీడీపీ అధ్యక్షుడు ఇజ్జిగాని వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కట్టా నాగ దుర్గారావు, టీడీపీ నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇక..వాసవి పెనుగొండ!

పెనుగొండ ఊరి పేరు మార్పునకు ప్రభుత్వం అంగీకారం.. ఆర్య వైశ్యుల హర్షం

పెనుగొండ, నవంబరు 1(ఆంధ్రజ్యోతి):ఆర్య వైశ్యుల ఆరాధ్య దైవం కన్యకా పరమేశ్వరి పుణ్యధామం పెనుగొండ. ఈ క్షేత్రాన్ని 'వాసవి పెనుగొండ'గా మార్పు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి సవిత స్పష్టతనిచ్చారు. త్వరలో జీవో విడుదల చేయనున్నట్టు వారు తెలిపారు. దీనిపై ఆర్య వైశ్యులలో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. ఈ ఏడాది జనవరి 31న అమ్మవారి ఆత్మార్పణ దినాన్ని ప్రభుత్వపరంగా ప్రకటించి ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు పెనుగొండ క్షేత్రానికి వచ్చారు. ఆ సమయంలో ఆర్య వైశ్య సంఘం నేతలు పెనుగొండను వాసవి పెనుగొండగా మార్చాలని కోరుతూ ఆయనకు వినతిపత్రం అందించారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. తర్వాత జనసేన అధినేత పవన్ కల్యాణ్ వాసవి ధామ్‌కు వచ్చిన తరుణంలోను ఆయన దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లారు. ఇటీవల పవన్ కార్యాలయ సిబ్బంది పెనుగొండ వచ్చిన తరుణంలో మరోసారి విన్నవించారు. రెండు రోజుల క్రితం సీఎం చంద్రబాబు త్వరలోనే 'వాసవి పెనుగొండ'గా మార్పు చేస్తామని ఎమ్మెల్యే పితానికి తెలిపారు.

రెండు మూడు రోజుల్లో ప్రకటన



ఆర్య వైశ్యుల ఆరాధ్యదైవం పెనుగొండ వాసవి కన్యకా పరమేశ్వరి కొలువైన క్షేత్రం. దేశవ్యాప్తంగా వున్న ఆర్య వైశ్యులు జీవితంలో ఒక్కసారైనా ఈ క్షేత్రాన్ని దర్శించుకుని భక్తిని చాటుకుంటారు. ఈ నేపథ్యం లోనే ఆంధ్రప్రదేశ్‌లో పెనుగొండ, పెనుకొండ అనే పేర్లతో రెండు ప్రాంతాలు ఉండటంతో దేశవ్యాప్తంగా వున్న భక్తులు తికమకపడుతున్నారు. సుదీర్ఘ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెనుకొండకు వెళ్లి మళ్లీ ఇక్కడకు వస్తున్నారని ఆర్యవైశ్యుల ప్రతినిధులు వాసవి పెనుగొండగా నామకరణం చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లను కోరారు. ఈ మేరకు వారు అంగీకరించారు. రెండు, మూడు రోజుల్లో అధికారిక ప్రకటన వెలువడనుంది. భవిష్యత్తులో వాసవి పెనుగొండగా నామకరణం జరుగుతుంది.

- పితాని సత్యనారాయణ, ఆచంట ఎమ్మెల్యే





పెనుగొండ వాసవీ మాతను దర్శిస్తున్న చంద్రబాబు (ఫైల్)

చరిత్రలో నిలిచిపోతుంది



ఈ పుణ్యక్షేత్రాన్ని 'వాసవి పెనుగొండ'గా మారుస్తుండడంతో మాకు ఎంతో శక్తి వచ్చినట్లు అయ్యింది. చాలా సంతోషం. 2025 జనవరిలో సీఎం చంద్రబాబు వాసవిమాతను దర్శించుకుని ఇచ్చిన హామీ మేరకు పేరు మారుస్తున్నారు. ఆయనకు కృతజ్ఞతలు. ఎమ్మెల్యే పితాని సత్య నారాయణతోపాటు స్థానిక ప్రజలు, భక్తుల సహకారం మరువలేనిది. భవిష్యత్తులో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెంది, చరిత్రలో నిలిచిపోతుంది.

- ప్రజ్ఞానంద సరస్వతి బాల స్వామీజీ, వాసవి ధామ్ పీఠాధిపతులు, పెనుగొండ

పేరు మార్పు సంతోషకరం



ప్రభుత్వం ఎంతో సహకరించింది. 2018లో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఆధ్వర్యంలో చంద్రబాబును కలిశాం. ఆ సమయంలోనే పేరు మార్పు కోరాం. వాసవి మాత ఇక్కడ జన్మించింది. వాసవి పెనుగొండగా మార్చాలని అప్పటి నుంచి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాం. అనంతపురం జిల్లాలో పెనుకొండ, తెలంగాణలో పెనుగొండ, పశ్చిమలో పెనుగొండ ఉన్నాయి. ఇతర దేశాల్లోని భక్తులు అయోమయం గురికావడంతో వాసవి పెనుగొండగా మార్పు కోసం ప్రయత్నించాం. పేరు మారుస్తుండడం సంతోషంగా ఉంది.

- డాక్టర్ పీఎన్ గోవిందరాజులు, ట్రస్టు చైర్మన్

పోలవరం పరిహారం

» నిర్వాసితుల ఖాతాల్లో జమ.. ఫోన్‌లకు మెసేజ్‌లు
» 41.15 కాంటూరు లెవెల్‌లో పెండింగ్ క్లియరెన్స్
» ప్రాజెక్టు నిర్మాణానికి తొలగిన అడ్డంకులు

కుక్కునూరు/వేలేరుపాడు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం పోలవరం నిర్వాసితులను అన్ని విధాలా న్యాయం చేస్తోంది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా 41.15 కాంటూరు లెవెల్‌లో వున్న నిర్వాసితులకు పరిహారం చెల్లింపులో భాగంగా వ్యక్తిగత పునరావాస పరిహారం, కోల్పోతున్న ఇళ్లకు పరిహారం చెల్లింపులు ప్రారంభమయ్యాయి. వేలేరుపాడులో శనివారం మంత్రి నిమ్మల రామానాయుడు పరిహారం చెల్లింపు ప్రక్రియ ఆరంభించారు. నిర్వాసితుల ఖాతాలో పరిహారం జమ అవుతున్నట్లు ఫోన్ మేసేజ్‌లు వస్తున్న క్రమంలో నిర్వాసితుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. అల్లూరి జిల్లా కూనవరం, వీఆర్ పురం, ఏలూరు జిల్లా కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని నిర్వాసితుల ఖాతాల్లో పరిహారం జమవుతోంది. కుక్కునూరు మండలం 8 గ్రామాలు, వేలేరుపాడు మండలం 27 గ్రామాలు 41.15 కాంటూరు లెవెల్‌లో ఉన్నాయి. ఈ ఏడాది జనవరిలో రూ.800 కోట్ల పరిహారం వ్యక్తిగత పునరావాస పరిహారం, కోల్పోతున్న ఇళ్లకు పరిహారం పునరావాస కాలనీలో ఇళ్లు వద్దనుకున్న వారికి పరిహారం చెల్లించారు. కొందరు నిర్వాసితులకు వివిధ కారణాలతో పరిహారం చెల్లింపులు పెండింగులో ఉన్నాయి. ఆ కారణాలను అధికారులు గుర్తించి తిరిగి చెల్లింపులు జరిపేలా ప్రక్రియ ఆరంభించారు. ఇంతలోనే ప్రభుత్వం రూ.1000 కోట్ల కోసం విడుదల చేయడంతో నిర్వాసితులకు చెల్లింపులు ఆరంభమయ్యాయి. అన్ని అర్హతలున్నా కొందరు నిర్వాసితుల వ్యక్తిగత పరిహారం, ఇళ్ల పరిహారం పెండింగ్‌లో ఉంది. అవి క్లియర్ చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

చంద్రబాబుకు కృతజ్ఞతలు



గతంలో చంద్రబాబు ప్రభుత్వ హయాంలో భూములకు పరిహారం ఇచ్చారు. నిర్వాసితులకు ఈ ఏడాది జనవరిలో, తిరిగి ఇప్పుడు పరిహారం చెల్లిస్తున్నారు. పరిహారం అందడంతో నిర్వాసితు లకు మేలు జరుగుతుంది. సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు.

- ములిశెట్టి నాగేశ్వరరావు, కుక్కునూరు

మా కష్టాలు తీరినట్లే..



ఏటా గోదావరి వరదలతో ఎన్నో బాధలు పడేవాళ్లం. గోదావరి వచ్చినప్పుడల్లా తట్టాబుట్టా సర్దుకుని మరో ప్రాంతానికి వెళ్లి మూడు నెలల పాటు తలదాచుకుని, వరదలు తగ్గిన తర్వాత ఇళ్లకు తిరిగి వచ్చేవాళ్లం. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వ్యక్తిగత, ఇళ్ల పరిహారాలు చెల్లి స్తున్నారు. ఇక నిర్వాసితుల బాధలు తొలగినట్లే.

- పిచ్చుకరాజు, ఉపసర్పంచ్, కుక్కునూరు

న్యాయం జరిగింది



నా బ్యాంకు ఖాతాలో ఇంటికి రూ.2.67 లక్షల పరిహారం జమ అయ్యింది. ఈ ఏడాది జనవరిలో వ్యక్తిగత పునరావాస పరిహారం కింద రూ.6.36 లక్షలు చెల్లించారు. ఇప్పుడు నాకు అన్నిరకాల పరిహారం అందడంతో న్యాయం జరిగింది.

- ఊటుకూరి రామకృష్ణ, నిర్వాసితుడు



నిర్వాసితులకు పరిహారం చెక్కును అందిస్తున్న మంత్రి నిమ్మల, ఎమ్మెల్యేలు బాలరాజు, శిరీష, కలెక్టర్ వెట్రిసెల్వి, బొరగం

రూ.3.16 లక్షలు జమ



ఈ రోజు నా ఇంటికి సంబంధించి రూ.3.16 లక్షలు పరిహారం జమ అయినట్టు ఫోన్ మెసేజ్ ద్వారా తెలిసింది. జనవరిలో నాకు రూ.6.36 లక్షలు పరిహారం చెల్లించారు. మా పరిహారం పూర్తి స్థాయిలో చెల్లించారు. ప్రభుత్వానికి ధన్యవాదాలు.

- పడాల సత్యవతి, కుక్కునూరు



గిరిజనుల సంప్రదాయ వేషధారణలో.. డప్పు వాయిస్తున్న మంత్రి నిమ్మల

నిర్వాసితులకు గ్రీవెన్స్‌సెల్

» పరిహారం సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చు : మంత్రి నిమ్మల
» వేలేరుపాడులో పోలవరం నిర్వాసితులకు చెక్కుల అందజేత

ప్రాజెక్టు నిర్మాణం వల్ల నష్టపోతున్న ప్రతీ ఒక్క నిర్వాసితుడికి పూర్తిస్థాయి పరిహారాలు ఇళ్ల నిర్మాణాలు చేసి అందించి వారిని సంతోషంగా ఉంచడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పోలవరం భూసేకరణ, పునరావాసం నిర్వాసితుల సభ, పరిహారాల చెక్కులు అందించే కార్యక్రమాన్ని వేలేరుపాడు జూనియర్ కాలేజీ ఆవరణలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా నిమ్మల మాట్లాడారు. 'కొన్ని కారణాల కారణంగా పరిహారాల చెల్లింపులో అవరోధాలు ఏర్పడితే వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక గ్రీవెన్స్‌సెల్ ఏర్పాటు చేస్తాం. పరిహారం రాని ఏ ఒక్కరు అధైర్యపడవద్దు. రాష్ట్రాభివృద్ధికి ప్రధానిమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి లోకేశ్ ఆహర్నిశలు పని చేస్తున్నారు. వారికి ప్రజల ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలి' అని కోరారు.

న్యాయం చేసేది కూటమి ప్రభుత్వమే

నిర్వాసితులకు అండగా ఉండి, అన్ని విధాలా న్యాయం చేసేది కూటమి ప్రభుత్వమేనని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. జగన్ అధికారంలో ఉండి ఐదేళ్లలో చేయలేకపోయిన పనులు కూటమి ప్రభుత్వం చేస్తోందన్నారు. మధ్య దళారులకు అవకాశం లేకుండా ఖాతాలకు పరిహారం సొమ్ముల బదిలీ జరుగుతోందని అన్నారు. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని

(మిగతా 8వ పేజీలో)



లాల్వ డ్రెయిన్‌పై పూర్తి డైవర్షన్ రహదారి

లాల్వ డ్రెయిన్‌పై డైవర్షన్ రహదారి నిర్మాణం పూర్తి

కలిదిండి, నవంబరు 1(ఆంధ్రజ్యోతి):కలిదిండి లాల్వ డ్రెయిన్‌పై రెండు రోజులుగా జరుగుతున్న డైవర్షన్ రహదారి నిర్మాణ పనులు శనివారం సాయంత్రానికి పూర్తయ్యాయి. అక్టోబరు 24న ఈ డ్రెయిన్‌పై తాత్కాలిక వంతెన కూలిపోవడంతో కలిదిండి నుంచి కైకలూరు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. కోరుకొల్లు, వేమవరప్పాడు తామరకొల్లు మీదుగా కైకలూరుకు వాహనాలను మళ్లించారు. పాదచారుల రాకపోకలకు కాలిబాట ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆర్అండ్‌బీ ఎస్ఈ విజయరత్నం, డీఈఈ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో డ్రెయిన్‌పై డైవర్షన్ రహదారి నిర్మాణ పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేశారు. ఆదివారం నుంచి కలిదిండి నుంచి కైకలూరు వాహనాల రాకపోకలు యథావిధిగా కొనసాగించవచ్చని డీఈఈ తెలిపారు. వారం రోజుల్లో రహదారిని పునరుద్ధరించడంతో వాహనదారులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

హెచ్ఎంకు షోకాజ్ నోటీసు

ఏలూరు అర్బన్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి):మధ్యాహ్న భోజన పథకం బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారంటూ వచ్చిన ఆరోపణలపై పౌరసరఫరాలశాఖ, జిల్లా విద్యాశాఖల అధికారులు, సిబ్బంది శనివారం స్థానిక కోటదిబ్బ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తనిఖీలు నిర్వహించారు. స్కూలుకు సరఫరా చేసిన బియ్యంలో ఇప్పటివరకు వినియోగంపోను ఉండాల్సిన నిల్వల్లో తేడాలున్నట్టు ఇరుశాఖల అధికారుల తనిఖీల్లో ధ్రువపడడంతో పాఠశాల హెచ్ఎం పి.పార్వతికి షోకాజు నోటీసు జారీ చేసినట్టు డీఈవో తెలిపారు. అభియోగాలపై తక్షణమే లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని హెచ్ఎంను ఆదేశించారు. తనిఖీల్లో సివిల్ సప్లయీస్ ఏఎస్‌వో, డీటీ, ఎంఈవో అరుణ్‌కుమార్, డీఎంవో కార్యాలయ టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

జీతాల కోసం పంచాయతీ కార్మికులు విధుల బహిష్కరణ

» మద్దతు తెలిపేందుకు వచ్చిన టీడీపీ, వైసీపీ నేతల మధ్య వాగ్వాదం.. కైకలూరు పంచాయతీలో ఉద్రిక్తత

కైకలూరు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్మికుల జీతాల కోసం విధులను బహిష్కరించిన ఘటనలో టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కైకలూరు పంచాయతీలోని 82 మంది కార్మికులు ఆరు నెలలుగా జీతాలు లేవని విధులను బహిష్కరించి కైకలూరు రక్షిత మంచినీటి పథకాల వద్ద శనివారం నిరసనకు దిగారు. విషయం తెలిసి మండల టీడీపీ అధ్యక్షుడు పెన్మెత్స త్రినాథరాజు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పీజేఎస్ మాల్యాద్రి, పట్టణ పార్టీ అధ్యక్షుడు పడమటి వాసు, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎండీ జానీ, మహిళా నాయకురాలు పోలవరపు లక్ష్మీరాణి అక్కడకు వెళ్లి కార్మికులతో మాట్లాడారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ప్రత్యేకంగా దృష్టి సారించారని ఇప్పటికే ఆయన సొంతంగా రూ.8.10 లక్షలు కార్మికుల ఇబ్బందుల దృష్ట్యా అందజేశారని వివరించారు. శుక్రవారం ఎమ్మెల్యే జిల్లా ఉన్నతాధికారులతో చర్చించారని 3, 4 రోజుల్లో పరిష్కారం అవుతుందని కార్మికులకు నచ్చజెప్పుతున్నారు. ఇదే తరుణంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు తన అనుచరులతో కలిసి పంచాయతీ కార్మికుల వద్దకు వచ్చి వారి సమస్యలను తెలుసుకునేందుకు ప్రయత్నించారు. ఈక్రమంలో టీడీపీ నాయకుడు ఎండీ జానీ వైసీపీ పాలనలో కైకలూరు పంచాయతీలో అవినీతి మచ్చ పులుముకుందని అప్పటి నుంచి కార్మికులు జీతాలకు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మీ పాలనలో కష్టాలకు గురిచేసి ఇప్పుడు పరామర్శలకు వస్తారా.. అంటూ ప్రశ్నించడంతో వైసీపీ నేతలు ఎదురుదాడికి దిగారు. ఈ తరుణంలో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. కొద్దిసేపటికి అక్కడి నుంచి వైసీపీ నాయకులు వెళ్లిపోయారు. అనంతరం టీడీపీ నాయకులు పంచాయతీ కార్మికులతో, అధికారులతో మాట్లాడి త్వరలోనే సమస్యను పరిష్కరించి జీతాలు ఇప్పిస్తామని వారికి హామీ ఇవ్వడంతో కార్మికులు ఆందోళన విరమించారు. అప్పటికప్పుడే పార్టీ నేతల సమక్షంలోనే మంచినీటిని సరఫరా చేశారు.



కైకలూరులో టీడీపీ నాయకులతో వైసీపీ జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు వాగ్వాదం

ఎట్టకేలకు మోక్షం

» బోయగూడెం-సీతానగరం రోడ్డు పనుల్లో కదలిక

చింతలపూడి, నవంబరు 1(ఆంధ్రజ్యోతి):బోయగూడెం వయా శెట్టివారిగూడెం, సీతానగరం రోడ్డు పనులకు కదలిక ప్రారంభమైంది. శనివారం ఈ రోడ్డులోని ఏర్పడిన గోతులలో రాళ్లను పోసి చదును చేసే కార్యక్రమం చేపట్టారు. ఇరవై ఏళ్లుగా ఈ మార్గంలోని 11 గ్రామాల ప్రజలు రోడ్డు వేయాలని ఆందోళనలు చేపట్టినా ఫలితంలేదు. 2018లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.ఎనిమిది కోట్లు మంజూరు చేస్తూ పంచాయతీరాజ్‌కు చెందిన ఈ రోడ్డుకు శంకుస్థాపన జరిపారు. ఆ తర్వాత ప్రభుత్వం మారింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ రోడ్డు వంక చూసిన దాఖలాలు లేవు. వేసిన శిలాఫలకం పెకిలించి ఎక్కడో చెరువులో పడవేశారు. 16 కిలోమీటర్ల పొడవులో మూడు పంచాయతీలు, 11 శివారు గ్రామాలు ఉన్నాయి. 15 ఏళ్లుగా ఈ మార్గంలో బస్సులు రద్దు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక తిరిగి నాబార్డు రుణం రూ.20 కోట్లు మంజూరు కాగా ఈ పనులు గతేడాది ఆగస్టులో చేపట్టారు. కొన్ని చోట్ల కల్వర్టులు నిర్మించారు. గ్రామాల్లో సీసీ రోడ్లు వేసి నిలిపివేశారు. ఆపై కాంట్రాక్టర్ పనులను నిలిపివేశాడు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రారంభించడంతో రోడ్డు పూర్తయితే బస్సులు తిరుగుతాయని, ఉచిత ప్రయాణం సౌకర్యం పొందవచ్చని మహిళలు ఆశించారు. రోడ్డు పనులు నిలిపివేయడంతో కాంట్రాక్టర్‌ను గ్రామస్థులు ప్రశ్నించగా 'నాకు ఐదేళ్ల సమయం ఉంది, ఎప్పుడైనా చేస్తాను' అంటూ సమాధానం ఇచ్చాడు. దీనిపై వెంకటాపురం మాజీ సర్పంచ్ ఆది సత్యనారాయణ ఎంపీ పుట్టా మహేష్‌కుమార్‌కు, ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్‌కు, కలెక్టర్ వెట్రిసెల్విలకు ఫిర్యాదులు చేశారు. ఈ నేపథ్యంలో శనివారం నుంచి పనులు చేపట్టడంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మార్చిలోగా ఈ పనులు పూర్తి చేస్తామని అధికారులు చెప్పారని ఆది సత్యనారాయణ తెలిపారు.

కోర్టు కానిస్టేబుళ్లు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి

» ఏఎస్పీ సూర్యచంద్రరావు



ఏలూరు క్రైం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ముద్దాయిలకు శిక్ష పడేలా సమర్థ వంతంగా కోర్టు కానిస్టేబుళ్ల విధులను నిర్వర్తించాలని ఏఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు ఆదేశించారు. జిల్లా కోర్టు మానిటరింగ్ సెల్ సభ్యులతో జిల్లా పోలీస్ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వ హించారు. ఏఎస్పీ మాట్లాడుతూ నేరస్తులు శిక్ష తప్పించుకోకూడదని బాధితులకు న్యాయం జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో కోర్టు మానిటరింగ్‌సెల్ ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు 37 కేసుల్లో కోర్టులు శిక్షలను విధించాయన్నారు. కోర్టు మానిటరింగ్ సెల్ ఇన్‌స్పెక్టర్ ఎం.సుబ్బారావు, డీసీర్బీ సిబ్బంది, కోర్టు మానిటరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతిభ

ఎస్పీ కిశోర్ సారథ్యంలో సైబర్ నేరగాళ్లకు చెక్

రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారుల నుంచి ప్రశంసాపత్రాలు

■ లోపలి పేజీలో..

జంగారెడ్డిగూడెం ఏఎస్పీగా సుస్మిత

ఏలూరు క్రైం, నవంబరు 1(ఆంధ్రజ్యోతి):జంగారెడ్డిగూడెం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్‌గా మొదటిసారిగా ఐపీఎస్ అధికారి ఆర్.సుస్మితను నియమిస్తూ ప్రభుత్వం శనివారం రాత్రి ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్రంలో ఐపీఎస్ అధికారుల్లో 21 మందికి పోస్టింగ్‌లు, బదిలీలు కల్పించారు. 2023 ఐపీఎస్ సుస్మితను జంగారెడ్డిగూడెం అసిస్టెంట్ సూపరింటెంట్ ఆఫ్ పోలీస్‌గా నియమించారు. ఈమె సోమవారం బాధ్యతలు చేపట్టనున్నారు. అక్కడ ప్రస్తుతం డీఎస్పీగా పనిచేస్తున్న యు.రవిచంద్రను బదిలీ చేశారు.

విద్యుత్ కనెక్షన్.. చిటికెలో

ఈపీడీసీఎల్ కొత్త విధానం

■ లోపలి పేజీలో..


చిన వెంకన్న ఆలయ అనివేటి మండపంలో యాత్రికుల రద్దీ

గోవిందా.. గోవిందా..

భక్తులతో కిటకిటలాడిన శ్రీవారి క్షేత్రం

ద్వారకాతిరుమల, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): గోవిందుని నామాలతో శ్రీవారి క్షేత్రం మార్మోగింది. కార్తీక మాసం ఏకాదశి పర్వదినం, శనివారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు చిన వెంకన్న దర్శనానికి తరలివచ్చారు. ఉదయం నుంచి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. క్యూలైన్లు, ప్రసాదాల కౌంటర్లు, క్యూకాంప్లెక్స్‌లు, అన్నదానం వద్ద భక్తుల సందడి నెలకొంది. దాదాపు 20 వేల మంది స్వామి, అమ్మవార్లను దర్శించినట్లు ఆలయ అధికారుల అంచనా. దర్శనానంతరం వారంతా వకుళమాత అన్న ప్రసాద భవనానికి చేరుకుని ఉచిత అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

భక్తుల సెల్‌ఫోన్ కష్టాలు..

శ్రీవారి క్షేత్రానికి వచ్చిన భక్తులకు సెల్‌ఫోన్ కష్టాలు వెంటాడాయి. గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి సెల్‌ఫోన్లు దాచేందుకు భక్తులు అవస్థలు పడ్డారు. శ్రీవారి దర్శనానికి సెల్‌ఫోన్ తీసుకెళ్లడం నిషేధం. దేవస్థానం ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్లలో రూ.5 చెల్లించి వాటిని భద్రపరుచుకోవచ్చు. అయితే కౌంటర్ నిర్వహణలోపం భక్తులకు శాపంగా మారింది. స్వామి దర్శనం కంటే ముందుకు సెల్‌ఫోన్ భద్రపరిచేందుకు గంటల తరబడి క్యూలో వేచి ఉన్నారు. దర్శనం అనంతరం ఫోన్ తిరిగి తీసుకునేందుకు కూడా గంటల తరబడి క్యూలో ఉండడం భారంగా మారింది. ఇదెక్కడి దారుణం స్వామీ అంటూ భక్తులు వాపోయారు.


సెల్‌ఫోన్ భద్రపరిచే కౌంటర్ వద్ద క్యూలైన్


పోటీలను ప్రారంభిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ

క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలు ప్రారంభం

ఏలూరు రూరల్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): క్రీడలతో శారీరక దృఢత్వమే కాకుండా మానసికోల్లాసం, సంపూర్ణ ఆరోగ్యాలు చేకూరతాయని జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అండర్-14, 17 బాల బాలికల తైక్వాండో పోటీలు శనివారపు పేట జడ్పీ హైస్కూల్‌లో శనివారం ప్రారంభమయ్యాయి. పాఠశాలలో జ్యోతి వెలిగించి పోటీలను జిల్లా విద్యాశాఖ అధికారితో కలిసి ఆమె ప్రారంభించారు. కేవలం చదువుకే పరిమితం కాకుండా విద్యార్థులు ఆటల్లో రాణించాలన్నారు. డీఈవో వెంకట లక్ష్మమ్మ మాట్లాడుతూ క్రీడల్లో రాణించి, రాష్ట్ర కీర్తి పతకాన్ని జాతీయ స్థాయిలో ఎగురవేయాలన్నారు. పోటీలకు 13 జిల్లాల నుంచి 600 మంది క్రీడాకారులు హాజరయ్యారని ఎస్‌జీఎఫ్ సెక్రటరీ అలివేలు మంగ తెలిపారు. విజేతలు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆమె తెలిపారు. డీవైఈవో ఎస్.రవీంద్రభారతి, ఎంఈవో అరుణ్‌కుమార్, పాఠశాల హెచ్‌ఎం ప్రకాష్, పద్మలత, ఇందుకూరి రమేష్, ఎస్‌ఎంసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


వ్యాయామ కళాశాలలో 42 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు

42 ఏళ్ల స్నేహ బంధం

గోపన్నపాలెం వ్యాయామ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

దెందులూరు,నవంబరు 1(ఆంధ్రజ్యోతి): గోపన్నపాలెం శ్రీసీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాలలో 1981-82 సంవత్సరం చదివిన పూర్వ వ్యాయామ విద్యార్థులు 42 ఏళ్ల తరువాత కలిశారు. ప్రిన్సిపాల్ నతానియల్ అధ్యక్షతన శనివారం పూర్వ విద్యార్థులంతా సమావేశమయ్యారు. ఆంధ్ర యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ డాక్టర్ పీఆర్ నారాయణస్వామి, ఉస్మానియా యూనివర్సిటీ ఫిజికల్ మాజీ డైరెక్టర్ జె.ప్రభాకర్ ఆధ్వర్యంలో పూర్వ గురువులు కృష్ణంరాజు, సత్యనారాయణరాజును సన్మానించారు. ఇటీవలమృతి చెందిన పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్, ఉపాధ్యాయులు నరసింహమూర్తి, రంగరాజు, లక్ష్మీనారాయణకు నివాళులర్పించారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు ఈ.బ్రహ్మం, కుసుమ, పురషోత్తం, పూర్వ విద్యార్థులు సందడి చేశారు. రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు కుమార్ ప్రసాద్, శ్రీనివాస్, సీత కుమారి, రామారావు, మరడాని అచ్యుత్, పోలీస్, ప్రిన్సిపాల్, ప్రొఫెసర్లు కలిసి భోజనం చేశారు.


వీరమ్మ పాండ్‌లో బోట్ షికారు చేస్తున్న కలెక్టర్ నాగరాణి, అధికారులు

భీమవరంలో బోట్ షికార్

భీమవరం టౌన్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేందుకు బీవీ.రాజు వీరమ్మ పార్కులో బోటు షికారు ఏర్పాటు చేశామని కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. పట్టణంలోని బీవీ రాజు వీరమ్మ పార్కులో బోటు షికారును శనివారం ఆమె ప్రారంభించారు. భవ్య భీమవరం పేరిట ఇప్పటికే పట్టణంలో పలు పార్కులు, కూడళ్లు అభివృద్ధి చేపట్టామన్నారు. దాతల సహకారంతో భీమవరం సుందరీకరణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, డీఆర్డీఏ పీడీ వేణుగోపాల్, జిల్లా టూరిజం అధికారి ఎ.అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.



పాలకొల్లు రైల్వే స్టేషన్ వద్ద పొగ మంచు


పాలకొల్లు గాయత్రినగర్ రోడ్డులో మంచు పరదా


తణుకులో ఉదయం వరకు అలుముకున్న పొగమంచు

మంచు ముసుగు

తణుకు/మొగల్తూరు/పాలకొల్లు టౌన్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ ప్రభావంతో గాలులు, వర్షాలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేశాయి. తుఫాన్ ప్రభావం నుంచి బయటపడుతున్న వేళ మంచు ముసుగేసింది. శుక్రవారం అర్థరాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు భారీ పొగమంచు కురిసింది. జాతీయ రహదారితో పాటు గ్రామాలు, పట్టణాల్లో రోడ్డుపై వాహనదారులకు మార్గం కనిపించక ఇబ్బందులు పడ్డారు. రెండు గజాల ముందున్న వాహనం కనిపిం చనంత దట్టంగా మంచుకు అలుముకుంది. అర్ధరాత్రి దాటిన తర్వాత రెండు గంటల సమయంలో పొగ మంచు కాస్తా చిన్నపాటి వర్షపు జల్లులను తలపించాయి. శనివారం ఉదయం ఎనిమిది గంటల వరకు మంచు దట్టంగా ఉంది. సుమారు 10 గంటల సమయంలో నెమ్మదిగా మంచు తెరలు వీడాయి. మొగల్తూరులోని పలు రహదారులతో పాటు ప్రధాన వీధులలో మంచు కురిసింది. మామిడి చెట్లు, కొబ్బరి, అరటి చెట్లు మంచు ముసుగులో చిక్కుకున్నాయి. మామిడి పూత మాడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఉదయం 10 గంటల వరకూ మంచుతో విద్యార్థులు, వ్యాపారులు ఇబ్బందులు పడ్డారు. పాలకొల్లు పట్టణంలో శనివారం తెల్లవారుజామున మంచు కమ్మేసింది. ఉదయం 8గంటల వరకూ మంచుతో వాహనదారులు లైట్లు వేసుకుని ప్రయాణించారు. తెల్లవారుజామున ప్రయాణించే వారు మంచు కారణంగా ఇబ్బందులు పడ్డారు.


తణుకు రూరల్ మండలం తేతలి వద్ద జాతీయ రహదారిపై కమ్మేసిన మంచు



జాతీయ రహదారిపై తణుకు - తాడేపల్లిగూడెం మధ్య దువ్వ వద్ద దట్టంగా అలుముకున్న మంచు


మంచు ముసుగులో మొగల్తూరు ప్రధాన సెంటర్


ప్రత్యేక అలంకరణలో క్షీరా రామలింగేశ్వరస్వామి


ఆచంటేశ్వరుడికి పాలాభిషేకం


మద్ది ఆంజనేయుడికి పంచామృతాభిషేకం

క్షీరా రామలింగేశ్వరస్వామికి అభిషేకాలు

పాలకొల్లు అర్బన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కార్తీక ఏకాదశి శనివారం పంచారామ క్షేత్రంలో క్షీరా రామలింగేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అర్చకులు కృష్ణప్ప, పూర్ణయ్య, అనీల్ కుమార్ శర్మ, ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు, చైర్మన్ మీసాల రాము, ట్రస్టీలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి సుమారు 12 వేల మంది భక్తులు వచ్చినట్టు కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఆలయం సమీపంలోని రేపాక వారి సత్రంలో దూర ప్రాంతాల భక్తులు 4వేల మందికి భోజనాలు ఏర్పా టు చేశారు.

కిటకిటలాడిన ఆంచటేశ్వరాలయం


ఆచంట, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం ఏకాదశి సందర్భంగా శివాలయాలు భక్తుల తోపోటెత్తాయి. వేకువజామునే భక్తులు ఆయా శివాలయాల్లో దీపాలు వెలిగించి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఆచంటేశ్వరుని ఆలయం వేకువజాము నుంచే భక్తులతో కిటకిటలాడింది. భక్తులు స్వామి వారిని దర్శించుకుని ఆలయం వద్ద దీపాలు వెలిగించారు. స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించగా ఆలయ ఈవో ఆదిమూల వెంకట సత్యనారాయణ, చైర్మన్ నెక్కంటి గణేశ్వరరావు ఆధ్వర్యంలోప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

అంజన్నకు పంచామృతాభిషేకం

జంగారెడ్డిగూడెం రూరల్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం పురస్కరించుకుని గుర్వాయిగూడెం మద్ది ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని ఆలయ 108 ప్రదక్షణలు, తలనీలాలు, అన్నప్రాసనలతో మొక్కులు తీర్చుకుంటున్నారు. శనివారం ఉదయం ఆలయ ముఖ మండపం వద్ద స్వామి వారికి పంచామృత అభిషేకాలను అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం నాటికి వివిధ సేవల రూపంలో రూ.4,01,881 ఆదాయం వచ్చినట్టు, దేవస్థాన నిత్యాన్నదాన సత్రంలో సుమారు 5300 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించినట్టు ఈవో ఆర్‌వి చందన తెలిపారు.

భోగలింగేశ్వరునికి కలెక్టర్ అభిషేకం

భీమవరంటౌన్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం శివాలయాలలో భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ నాగరాణి తెలిపారు. కలెక్టర్ శనివారంభోగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి జలాభిషేకం నిర్వహించారు. ఆలయ పూజారులు జిల్లా కలెక్టర్ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ, ప్రసాదాలను, ఆశీర్వచనాలను అందజేశారు.


విద్యుత్ కాంతులతో పుష్కరిణి మధ్యలో మండపం

నేడు శ్రీవారి జల విహారం

సర్వాంగ సుందరంగా పుష్కరిణి

ద్వారకాతిరుమల, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): ద్వారకా తిరుమలలో శ్రీవారి జల విహారానికి దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేసింది. క్షీరాబ్ది ద్వాదశి పర్వదినమైన ఆదివారం రాత్రి స్వామివారు ఉభయదేవేరులతో సుదర్శన పుష్కరిణిలో విహరిస్తారు. పుష్కరిణిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. సాగర పరిసరాలను విద్యుత్ దీపకాంతులతో అలంకరించారు. స్వామి, అమ్మవార్లు విహరించే తెప్పను హంసవాహనంగా అలంకరిస్తున్నారు. పుష్కరిణి ముందు భారీ విద్యుత్ కటౌట్‌లను ఏర్పాటు చేశారు. ఆదివారం రాత్రి శ్రీవారు ప్రత్యేక వాహనంలో తిరువీధుల్లో తిరిగి పుష్కరిణి వద్దకు చేరుకుంటారు. అక్కడ తెప్పను అధిరోహించి పుష్కరిణిలో విహరిస్తారు. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు భక్తులు తరలి రావాలని ఈవో సత్యనారాయణ మూర్తి కోరారు.


హంస వాహనంగా అలంకరిస్తున్న పడవ

మాణిక్యాలరావు ఆశయ సాధనకు కృషి చేయాలి


పైడికొండల మాణిక్యాలరావు విగ్రహావిష్కరణలో కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, కుటుంబ సభ్యులు

తాడేపల్లిగూడెం, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): పైడికొండల మాణిక్యాలరావు ఆశయ సాధనకు బీజేపీ శ్రేణులు అంకితభావంతో పనిచేయాలని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ అన్నారు. పైడికొండల మాణిక్యాలరావు జయంతి పురష్కరించుకుని ఎన్వీఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన మాణిక్యాలరావు విగ్రహావిష్కరణ కార్యక్రమం శనివారం జరిగింది. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనివాసవర్మ మాట్లాడుతూ పార్టీకోసం కష్టపడి పనిచేసేవారికి తప్పక పదవులు వరిస్తాయనడానికి మాణిక్యాలరావు, తాను నిదర్శనం అన్నారు. కూటమి ప్రభుత్వ భాగస్వామ్యంలో భాగంగా నాడు మాణిక్యాలరావు నాడు రాష్ట్ర మంత్రి కాగా, ప్రస్తుత కేంద్ర మంత్రివర్గంలో తనకు పదవి వచ్చిందన్నారు. శ్రీనివాసవర్మ, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల బాబ్జి, మాణిక్యాలరావు కుంటుంబ సభ్యులు పైడికొండల విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో నిట్ ఏర్పాటుకు ఎంతో పోరాటం చేసి తీసుకొచ్చారన్నారు. జాతీయ స్థాయిలో పేరు రావడానికి మాణిక్యాలరావు కృషిచేశారన్నారు. తాను, మాణిక్యాలరావు కలిసి నిట్ తీసుకురావడానికి ఎంతో శ్రమించామన్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల బాబ్జి మాట్లాడుతూ తాడేపల్లిగూడెం మెయిన్‌రోడ్డు విస్తరించి శాశ్వత ప్రాతిపదికన రోడ్డు నిర్మాణంతో గుర్తింపు తీసుకొచ్చారన్నారు.

కేంద్ర మంత్రికి తేనీటి విందు

కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మకు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నివాసంలో తేనీటి విందు ఇచ్చారు. విగ్రహావిష్కరణకు ముందు ఆయన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నివాసానికి వెళ్లారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి, జిల్లా మాజీ అధ్యక్షుడు నార్ని తాతాజీ, కోడూరి లక్ష్మీనారాయణ, నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, కూటమి నాయకులు దువ్వా శ్రీనివాస్, వర్తనపల్లి కాశి, గొర్రెల శ్రీధర్, పాలూరి వెంకటేశ్వరరావు, గట్టిం మాణిక్యాలరావు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగురాలి బియ్యం బస్తా మోసిన ఎమ్మెల్యే

నరసాపురం, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): దివ్యాంగురాలికి సాయం చేసి ఎమ్మెల్యే నాయకర్ మానవత్వాన్ని చాటుకున్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంత బాధితులకు ప్రభుత్వం 50 కేజీల బియ్యంతో పాటు పంచదార, కందిపప్పు, ఉల్లి, నూనె తదితర నిత్యావసర సరుకులు ప్రభుత్వం అందజేసింది. నరసాపురం మండలం వేములదీవిలో శనివారం పలువురికి నిత్యావసరాలను ఎమ్మెల్యే నాయకర్, కార్పొరేషన్ల చైర్మన్లు కొత్తపల్లి సుబ్బారాయుడు, కొల్లు పెద్దిరాజు, రామరాజు, ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ పంపిణీ చేశారు. ఒక దివ్యాంగురాలు నిత్యావసర సరుకులు తీసుకుంది. వాటిని తీసుకెళ్లలేక సాయం కోసం ఎదురుచూస్తూ ఉండిపోయింది. గమనించిన ఎమ్మెల్యే నాయకర్ ఆమె వద్దకు వెళ్లి బియ్యం బస్తా భుజాన వేసుకుని గేటు బయట ఉన్న ఆమె రిక్షాలో ఉంచారు. అక్కడున్న వారంతా చప్పట్లతో ఎమ్మెల్యేను ప్రశంసించారు.


దివ్యాంగురాలికి ఇచ్చిన బియ్యం బస్తాను మోసుకెళుతున్న ఎమ్మెల్యే నాయకర్



ఈ రాయి.. ఓ జ్ఞాపకం

- మాయమవుతున్న మైలు రాళ్లు
- రోడ్డు పక్కన ఒరిగిపోయి.. విరిగిపోతున్న సూచికలు
- రాళ్లపై వెలిసిన రంగులు.. చెరిగిన అక్షరాలు

అత్తిలి, అక్టోబరు 31(ఆంధ్రజ్యోతి): గ్రామాలు, పట్టణాలకు దారి చూపి.. దూరం తెలిపే మైలురాళ్లను మరిచిపోతున్నారు.. కాదు కాదు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఘన విజయాలు.. పెను విషాదం.. ప్రత్యేక సందర్భాలు గుర్తుంచుకునే సందర్భాలను సైతం 'మైలు రాయి'గా పేర్కొనేంత ప్రాశస్త్యం ఉన్నా ఆ రాళ్లు జ్ఞాపకాలుగానే మిగిలిపోతున్నాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడం, గూగుల్ మేప్, జీపీఎస్ సాయంతో ప్రయాణం సులభతరం కావడంతో రహదారుల పక్కన మైలురాళ్లు శిథిలం అవుతున్నాయి. క్షేత్రస్థాయిలో రహదారులు, భవనాల శాఖ సైతం మైలు రాళ్లను నిర్లక్ష్యం చేసింది. గ్రామాలకు కొత్తగా వచ్చే వారికి వారికి, దూర ప్రయాణం చేసేవారికి ఈ మైలు రాళ్లే దిక్సూచి.

అక్షరాలు చెరిగిపోయాయి..!

గ్రామీణ రహదారుల పక్కన కొన్ని రాళ్లపై అక్షరాలు లేవు. మరికొన్ని పొదల్లో ఉన్నాయి. అత్తిలి మండలం కొమ్మర, ఈడూరు, కంచుమర్రు, స్కిన్నెరపురం, ఆరవల్లి తదితర గ్రామాలు వెళ్లేదారిలో ఈ పరిస్థితి కనిపిస్తోంది. తణుకు, ఇరగవరం మండలాల్లో కూడ ఇదే పరిస్థితి.

ఏడాదికోసారి శుభ్రం చేసేవారు..

గతంలో ఏడాదికి ఒకసారి రాళ్ల చుట్టూ తుప్పలను తొలగించడంతో పాటు చెరిగిన అక్షరాలను సంబంధిత శాఖ అధికారులు రాయించేవారు. ప్రస్తుతం పట్టించుకునే వారే లేరు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సమస్య పరిష్కరించాలని వాహన చోదకులు కోరుతున్నారు.

విద్యుత్ శాఖ ఏలూరు ఎస్ఈ
సాల్మన్‌రాజుకు సైక్లోన్ ఫైటర్ అవార్డు



ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి అవార్డు అందుకుంటున్న ఎస్ఈ సాల్మన్ రాజు

ఏలూరు సిటీ, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాను సమయంలో విద్యుత్ పునరుద్ధరణకు చేపట్టిన కృషికి విద్యుత్ శాఖ ఏలూరు జిల్లా ఎస్ఈ పి.సాల్మన్‌రాజు మొంథా సైక్లోన్ ఫైటర్ అవార్డు అందుకున్నారు. అమరావతిలో శనివారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆయనకు ప్రదానం చేశారు. ఏలూరు జిల్లాలో మొంథా తుఫాను సమయంలో విద్యుత్ స్తంభాలు, విద్యుత్ లైన్లు, విద్యుత్ ఫీడర్లు, సబ్ స్టేషన్‌లు దెబ్బతినడంతో సకాలంలో స్పందించి పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. కలెక్టరేట్ నుంచి విద్యుత్ శాఖ సిబ్బందిని మానిటరింగ్ చేయడంతో ఆయనకు అవార్డు దక్కింది. ఎస్ఈ సాల్మన్‌రాజుకు అవార్డు లభించడంతో విద్యుత్ శాఖ జేఏసీ నాయకులు, విద్యుత్ ఈఈలు, ఏడీఈలు, ఏఈలు, ఇతర సిబ్బంది ఆయనను అభినందించారు.



వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

మల్లిపెద్ది మనవరాలికి చంద్రబాబు ఆశీర్వాదం

ద్వారకాతిరుమల, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): ద్వారకాతిరుమలకు చెందిన టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ మల్లిపెద్ది వెంకటేశ్వరరావు మనవరాలి వివాహం మంగళగిరిలోని ఫంక్షన్ హాలులో ఆదివారం జరగనుంది. శనివారం జరిగిన హల్దీ ఫంక్షన్‌కు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు కాబోయే దంపతులను ఆశీర్వదించారు. వధూవరులు విరజ, సాయికృష్ణకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. సీఎం లండన్ ప్రయాణం ఉండడంతో ముందుగా ఈ శుభకార్యానికి వచ్చినట్లు మల్లిపెద్ది తెలిపారు.



ఆలయానికి వచ్చే దివ్యాంగుల సౌకర్యార్థం వీల్ చెయిర్స్ అందజేస్తున్న దాతలు

శ్రీవారి ఆలయానికి వీల్ చెయిర్స్ బహూకరణ

ద్వారకాతిరుమల, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): శ్రీవారి ఆలయానికి వచ్చే దివ్యాంగుల సౌకర్యార్థం ఇద్దరు దాతలు 10 వీల్ చెయిర్లను అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన ఎంహెచ్ పార్మా అధినేత కొల్లి మురళీ మధుసూదన రావు, ఉమాదేవి దంపతులు 5, ఏలూరుకు చెందిన బాలాజీ ఫార్మాటికల్స్ అధినేత జి.రవిచంద్ర 5 వీల్ చెయిర్లను ఉచిత ప్రథమ చికిత్సకేంద్రం వైద్యులు ఆర్ రాజేంద్రప్రసాద్, దాస్యం ప్రసాద్‌కు అందించారు. వారికి శ్రీవారి దర్శనం, తీర్థ, ప్రసాదాలు, వేద ఆశీర్వచనాన్ని అధికారులు ఏర్పాటు చేశారు.

డైట్ లెక్చరర్ల నియామకాలకు దరఖాస్తు గడువు పెంపు

ఏలూరు అర్బన్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): దూబచర్లలోని ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్)లో వివిధ విభాగాల్లో 4 సీనియర్ లెక్చరర్లు, 9 లెక్చరర్ల పోస్టుల భర్తీకి అధికారులు చర్యలు చేపట్టారు. రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా డిప్యూటేషన్‌పై భర్తీ చేసేందుకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ఇన్‌సర్వీస్ స్కూల్ అసిస్టెంట్లు దరఖాస్తుచేసుకోవచ్చని, ఈ నెల 3వరకు దరఖాస్తు గడువు పొడిగించినట్టు డైట్ ప్రిన్సిపాల్ ఎం.కమలకుమారి శనివారం తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తును ఏలూరు డీఈవో వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని, పూర్తిచేసిన తర్వాత లీప్ యాప్‌లో సమర్పించాల్సి ఉంటుందన్నారు. తర్వాత అన్ని సర్టిఫికెట్లు, జిరాక్స్ కాపీలను సంబంధిత డీడీవో ద్వారా డైట్ కేంద్రంలో అందజేయాలని సూచించారు. వివరాలకు డైట్ లెక్చరర్ లక్ష్మీనారాయణను 99122 77177 నంబరులో సంప్రదించాలని కోరారు.

రేపు జిల్లా స్థాయి కబడ్డీ ఎంపిక పోటీలు

టీ.నర్సాపురం, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 3న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ ఎంపిక పోటీలు జరుగుతాయని జిల్లా కార్యదర్శి కె.రంగారావు శనివారం తెలిపారు. ఎంపికలో పాల్గొనేవారు బాలురు 60 కేజీలలోపు, బాలికలు 55 కేజీల లోపు బరువుండాలని, 1-12-2009 తరువాత పుట్టిన వారై ఉండాలని ఆసక్తి గల క్రీడాకారులు తమ ఆధార్‌కార్డుతో హాజరు కావాలని సూచించారు. టి.నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో జరిగే పోటీలో పాల్గొనాలని ఆయన తెలిపారు. వివరాలకు సెక్రటరీ కె.రంగారావు ఫోన్ నంబరు 9951931133ను సంప్రదించాలన్నారు.

విద్యుత్ కనెక్షన్.. చిటికెలో



విద్యుత్ కనెక్షన్ల జారీకి ఏపీఈపీడీసీఎల్ కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. పారదర్శకతను పెంచి, వినియోగదారులకు సత్వర సేవలందించేందుకు ఏపీఈఆర్‌సీ నియమావళికి అనుగుణంగా ఏపీఈపీడీసీఎల్ కొత్త విద్యుత్ కనెక్షన్ల జారీ విధానాన్ని ప్రవేశపెట్టింది. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా, ప్రభుత్వ సేవలను పారదర్శకంగా, వేగంగా, సులభతరంగా పొందాలనే లక్ష్యంతో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు ఈజ్ ఆఫ్ లివింగ్ కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తున్నారు.

- ఈపీడీసీఎల్ కొత్త విధానం
- దరఖాస్తుతోనే స్థిర చార్జీల వసూళ్లు
- రాష్ట్రంలో తొలిసారిగా శ్రీకారం

(ఏలూరు సిటీ-ఆంధ్రజ్యోతి)

విద్యుత్ కనెక్షన్ ప్రక్రియను సులభతరం చేయటం, చార్జీల అమలులో పారదర్శకతను తీసుకురావటమే లక్ష్యంగా కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ జారీ చేసిన నిబంధనలు-2020 కు అనుగుణంగా, ఏపీఈఆర్‌సీ 2013 నాటి విధానాలలో అవసరమైన సవరణలు చేసింది. ఇప్పటి వరకు కొత్త విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు స్వీకరించిన తరువాత స్థల పరిశీలన చేసి ఎంత వ్యయం అవుతుందో అంచనా వేసే వారు. దానిపై సర్వీస్ లైన్ చార్జీలు, డెవలప్‌మెంట్ చార్జీలు వసూలు చేసే వారు. తనిఖీకి వచ్చిన అధికారి విచక్షణపై ఈ మొత్తం ఆధారపడి ఉండేది. ఈ ప్రక్రియకు కొంత సమయం పట్టేది. ఇప్పుడు కొత్త విధానంలో ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్లు, అంచనాల తయారీ అవసరం లేకుండా వేగవంతమైన సేవల వల్ల వినియోగదారులు ముందుగానే కనెక్షన్ చార్జీలపై స్పష్టమైన అవగాహన పొందుతారు. ఈ కొత్త విధానంలో 150 కిలోవాట్ల వరకు ఉన్న కనెక్షన్లకు స్థిర (ఫిక్స్) కనెక్షన్ చార్జీలుంటాయి. ఒక కిలో మీటరు పరిధిలో ఇప్పటికే విద్యుదీకరణ పూర్తయిన ప్రాంతాల్లో 150 కిలోవాట్ల వరకు లో టెన్షన్, హై టెన్షన్ కనెక్షన్లలో, 75 కిలోవాట్‌కు పైగా 150 కిలోవాట్ల వరకు కోరే వినియోగ దారులు ఈ స్థిర చార్జీలకు అర్హులవుతారని చెబుతున్నారు. అయితే ఒక కిలోమీటరు దూరానికి మించి ఉన్న ప్రాంతాలు, కొత్త లేఅవుట్ల విద్యుదీకరణ, వ్యవసాయ, అనుబంధ కనెక్షన్లు, అండర్ గ్రౌండ్ కేబులింగ్ అవసరమయ్యే సందర్భాల్లో ఈ స్థిర చార్జీలు వర్తించవు. దరఖాస్తు ఫీజు, సెక్యూరిటీ డిపాజిట్ తదితర రుసుం ప్రస్తుత నియమావళి ప్రకారం కొనసాగుతాయి.

పాత విధానంలో ఇలా..

ఇది వరకు కొత్త విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసిన తర్వాత సైట్ ఇన్‌స్పెక్షన్, ఎస్టిమేట్ తయారీ వంటి ప్రక్రియల ద్వారా కనెక్షన్ చార్జీలు నిర్ణయించేవారు. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు వినియోగదారుడు ఎంత మొత్తం చెల్లించాలి అనేది స్పష్టంగా తెలిసేది కాదు. ఎస్టిమేట్‌పై ఆధారపడి సర్వీస్ లైన్ చార్జీలు, డెవలప్‌మెంట్ చార్జీలు వసూలు చేసేవారు. ఈ విధానంలో ప్రాంతం, దూరం, లోడ్ వంటి అంశాలుపై చార్జీలు మారుతూ ఉండేవి.

కొత్త కనెక్షన్ చార్జీలిలా..

ఇప్పటికే విద్యుత్ సదుపాయం ఉన్న ప్రాంతానికి కిలోమీటరు పరిధిలో ఉన్నవారు కొత్త కనెక్షన్ తీసుకుంటే చార్జీలు ఇలా ఉంటాయి.

- గృహ విద్యుత్ వినియోగదారులకు మొదటి కిలోవాట్‌కు రూ. 1500
- వాణిజ్య వినియోగదారులకు మొదటి కిలోవాట్‌కు రూ. 1800, ఆపైన ప్రతి అదనపు కిలోవాట్‌కు రూ. రెండు వేల చొప్పున వసూలు చేస్తారు. ఇలా 20 కిలోవాట్లు వరకు లెక్కించి తీసుకుంటారు.
- ఇవి కాకుండా కనెక్షన్ లోడ్ చార్జీల (డొమెస్టిక్) కింద సర్వీస్ లైన్, డెవలప్ మెంట్ చార్జీలు కలిపి 500 వాట్ల వరకు రూ. 800, ఆపై 501 నుంచి 1000 వాట్ల వరకు రూ. 1500 రూపాయిలు చెల్లించాల్సి ఉంటుంది.
- నాన్ డొమెస్టిక్ / కమర్షియల్ కనెక్షన్లకు మొదటి 250 వాట్ల వరకు రూ. 600, 251 వాట్ల నుంచి 500 వాట్ల వరకు రూ. 1000 చెల్లించాలి.

కొత్త విధానంలో ఇలా..

కొత్తగా అమలులోకి వచ్చిన విధానంలో 150 కిలోవాట్ల వరకు ఉన్న అన్ని కొత్త కనెక్షన్లుకు/అదనపు లోడ్ లకు కేటగిరి ఆధారంగా స్థిర చార్జీలు నిర్ణయించారు. ఇప్పుడు సైట్ ఇన్‌స్పెక్షన్ లేదా ఎస్టిమేట్ అవసరం లేకుండా దరఖాస్తు సమయంలోనే వినియోగదారులు చెల్లించాల్సిన మొత్తం స్పష్టంగా తెలుస్తుంది. అందువల్ల కనెక్షన్ జారీ ప్రక్రియ వేగవంతమవుతుంది. డెవలప్‌మెంట్ చార్జీలు, సర్వీస్ లైన్ చార్జీలలో కలిపి స్థిరంగా చార్జీలు నిర్ణయించటంతో ఎటువంటి అదనపు చార్జీలు వసూలు చేయటం లేదు. 1 కిలోమీటరు పరిధిలో ఉన్న వినియోగదారులందరికీ ఒకే రకమైన చార్జీలు వర్తిస్తాయి. 20 నుంచి 150 కిలోవాట్ల వరకు 12 వేల 600 రూపాయిలు చొప్పున, హెచ్‌టి 75-150 కిలోవాట్ల వరకు 4,400 చొప్పున వసూలు చేయటం జరుగుతుంది.

వినియోగదారులకు వెసులుబాటు
-పి. సాల్మన్‌రాజు, ఎస్ఈ, ఏపీఈపీడీసీఎల్



కొత్త విద్యుత్ కనెక్షన్ల జారీ విధానం శనివారం నుంచి అమల్లోకి వచ్చింది. ఇక నుంచి వినియోగదారులు విద్యుత్ కనెక్షన్ పొందటం సులభ తరం. అలాగే ఈ విధానం వల్ల వినియోగదారులకు ఊరట. స్థిరమైన చార్జీలు ముందుగానే నిర్ణయించటం వల్ల ఎస్టిమేట్ పేరుతో ఎటువంటి జాప్యం ఉండదు. ఎవరికి ఎంత లోడ్ అవసరం అవుతుందో లెక్కించుకుని ఆ మేరకు విద్యుత్ కనెక్షన్‌కు చార్జీలు చెల్లించాలి. జారీలో పారదర్శకత.. వేగవంతంగా సేవలందుతాయి. జిల్లాలో ఇక నుంచి విద్యుత్ వినియోగదారులు సమయాన్ని వృథా చేసుకోకుండా విద్యుత్ కనెక్షన్ పొందవచ్చు.



సైబర్ మోసగాళ్ళను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందిస్తున్న ఈగల్ ఐజీ రవికృష్ణ

పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతిభ

- ఎస్పీ కిశోర్ సారథ్యంలో సైబర్ నేరగాళ్లకు చెక్
- రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారుల నుంచి ప్రశంసాపత్రాలు

ఏలూరు క్రైం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా సైబర్ నేరాలకు సంబంధించి ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి. ఎక్కడా కేసులను ఛేదించిన దాఖలాల్లేవు. ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప శివకిషోర్ కాన్పూర్ ఐఐటీలో ఇంజనీర్ కావడం, ఆర్టిఫిషియల్ సీనియర్ సైంటిస్టుగా ఉద్యోగం చేయడంతో ఆయనకు ఆన్‌లైన్‌పై, సాఫ్ట్‌వేర్ రంగంపై పూర్తి పట్టు ఉంది. ఈ నేపథ్యంలో ఆయన ఐపీఎస్ అధికారిగా బాధ్యతలు చేపట్టినప్పటికీ తనకు పట్టున్న రంగాన్ని పోలీస్ శాఖకు ఏ విధంగా ఉపయోగించాలో యోచించి అనేక విధానాలను రూపొందించి రాష్ట్రంలోనే ఏలూరు జిల్లాకు ప్రత్యేకత తీసుకువస్తున్నారు. ఏలూరులోని ఒక మహిళా న్యాయవాదిని బెదిరించి రూ. 51 లక్షలు ఆమె అకౌంట్ నుంచి మూడు రోజుల్లోనే పలు అకౌంట్లకు బదిలీ చేసిన సంఘటనపై ఏలూరు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేయగా ఈ కేసును జిల్లా ఎస్పీ కిశోర్ స్వయంగా అధ్యయనం చేసి ఆయన పర్యవేక్షణలోనే 23 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో 4 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వివిధ రాష్ట్రాల్లో పర్యటించి మొత్తం మీద ఈ నేరానికి పాల్పడిన 11 మంది సైబర్ నేరగాళ్ళను అరెస్టు చేశారు. వీరు వినియోగించిన 12 బ్యాంకులకు సంబంధించి 12 అకౌంట్లను సీజ్ చేయడానికి సంబంధిత బ్యాంకులకు లేఖలు రాశారు. దీంతో జిల్లా ఎస్పీ కేపీఎస్ కిషోర్ పర్యవేక్షణలో ఈ కేసులో పనిచేసిన పోలీసు అధికారులు అయిన ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్‌కుమార్, భీమడోలు సీఐ యూజే విల్సన్, సైబర్ సెల్ సీఐ జి.దాస్, జంగారెడ్డిగూడెం సీఐ ఎంవీ సుభాష్, ఏలూరు టూటౌన్ సీఐ అశోక్‌కుమార్, చేబ్రోలు ఎస్ఐ ఎం. సూర్యభగవాన్, జంగారెడ్డిగూడెం ఎస్ఐ ఎస్‌కె జబీర్, ఏలూరు టూటౌన్ ఎస్ఐ వై. సుధాకర్, ఏలూరు టూటౌన్ ఎస్ఐ బి మధువెంకటరాజా, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ ఎన్. వీర ప్రసాద్, సైబర్‌సెల్ మహిళా ఎస్ఐ కె. వల్లీపద్మ, ఏలూరు టూటౌన్ ఏఎస్ఐ మహ్మద్ రాజా అహ్మద్, హెడ్‌కానిస్టేబుల్ కె రవికుమార్, భీమడోలు హెడ్ కానిస్టేబుల్ వై. శ్రీనివాసరావు, సెల్ ట్రాకింగ్ హెడ్ కానిస్టేబుల్ పి. వెంకట సత్యనారాయణ, కానిస్టేబుళ్ళు ఎంఎస్ శివకుమార్ (సైబర్ సెల్), బి నాగరాజు (ఏలూరు టూటౌన్), బి రామకృష్ణ (సెల్ ట్రాకింగ్), డీఎస్ కుమారి (ఏలూరు టూటౌన్), ఎం సత్యనారాయణ (సైబర్ సెల్), సీహెచ్‌వి రవిచంద్ర (సైబర్‌సెల్), కె సురేష్ (సైబర్ సెల్), హోంగార్డు ఎం. సతీష్‌ను రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులు అభినందించి ప్రశంసా పత్రాలను అందించారు.

సఖీ సురక్ష వైద్య శిబిరాలు

భీమవరంటౌన్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు ఇది అనాదిగా వస్తున్న నానుడి. ఇప్పుడు కాలం మారింది. ఇల్లాలి ఆర్యోగం ఇంటికి సౌభాగ్యం అని వినిపిస్తోంది. ప్రభుత్వం కూడా మహిళల ఆరోగ్యం శ్రద్ధచూపుతోంది. వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి పరీక్షలు నిర్వహిస్తోంది. సఖీ సురక్ష పథకం ద్వారా అక్టోబరులో ఒక విడత పూర్తిచేశారు. ఈ నెలలోను మహిళలకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. మెప్మా పథకం ద్వారా నిర్వహించే వైద్య శిబిరాల్లో స్పెషలిస్టుల ద్వారా ఆధునిక యంత్రాల సాయంతో పరీక్షలు చేస్తారు.

పరీక్షలు- ప్రయోజనాలు

దీర్ఘకాలిక వ్యాధులైన రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్, కొలెస్ట్రాల్, గుండె జబ్బులు, రొమ్ము, నోటి క్యాన్సర్‌లకు సంబంధించి పరీక్షలు చేస్తారు. ఆందోళన, ఒత్తిడితో బాధపడుతుంటే వారికి ప్రత్యేక కౌన్సెలింగ్ ఇప్పిస్తారు. మహిళా ఆరోగ్య పరిస్థితిపై తక్షణ సిఫార్సులు-సేవలు ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులతో అనుసంధానం చేస్తారు. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద ప్రత్యేక ఆరోగ్య కార్డు అందజేస్తారు. రూ. 5 లక్షల వరకు ఆరోగ్య బీమా కవరేజ్ ఉంటుంది. టెలి కన్సల్టేషన్, రిఫరల్ సౌకర్యం, మెరుగైన వైద్యం కోసం సిఫార్సులు చేస్తారు. డిజిటల్ ఆరోగ్య రికార్డులు పీహెచ్‌ఆర్ ద్వారా భద్రపరుస్తారు. ఐదు మునిసిపాలిటీల్లో ఉన్న 12 మంది హెచ్‌ఆర్‌సీల ద్వారా 35 ఏళ్ల దాటిన మహిళలకు అవగాహన కల్పించి వైద్య శిబిరాలకు వచ్చేలా చర్యలు చేపడతారు.

రెండో విడత శిబిరాలు ఇలా..

తేదీ	మునిసిపాలిటీ	లక్ష్యం	పరీక్షలు నిర్వహించే ప్రదేశం
7	తాడేపల్లి గూడెం	881	కౌన్సిల్ హాల్, మెప్మా విభాగంలోను
8	తణుకు	666	రోటరీ క్లబ్ రైల్వేస్టేషన్ దగ్గర
8	భీమవరం	977	మునిసిపల్ కౌన్సిల్ హాల్, 37వ వార్డులోను,
9	పాలకొల్లు	761	22వ వార్డు అర్బన్ హెల్త్‌సెంటర్, మెప్మా విభాగంలో
11	నరసాపురం	360	మున్సిపాల్టీలోని మెప్మా విభాగంలో

క్రైం సమాచారం

విద్యుదాఘాతంతో కూలీ మృతి



ఆదినారాయణ మృతదేహం

పోలవరం, నవంబరు1(ఆంధ్రజ్యోతి) : విద్యుదాఘాతంతో చెట్లు నరికే కూలీ మృతి చెందిన ఘటన పోలవరంలో శనివారం జరిగింది. పోలవరం స్టేషన్ రైటర్ భీమశేఖర్ తెలిపిన వివరాలివి.. పోలవరం మండలం ఎల్లండిపేట గ్రామానికి చెందిన కుక్క ఆదినారాయణ (28), తన అన్నయ్య, మరో ఇద్దరు కూలీలతో పట్టిసీమ యామినీ కల్యాణ మండపం సమీపంలో చెట్లు కట్ చేసే మిషన్లతో పనికి వెళ్లాడు. పని చేస్తున్న క్రమంలో సమీపంలో ఉన్న విద్యుత్ వైరుని తాకి షాక్‌కి గురై మృతి చెందాడు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలవరం ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించినట్లు రైటర్ తెలిపారు.

సైక్లిస్టును ఢీకొట్టి బోల్తా కొట్టిన ఆటో

- ఇద్దరు విద్యార్థినులతో పాటు మరొకరికి గాయాలు

తణుకు రూరల్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిపై సైక్లిస్టును ఢీకొట్టి బోల్తా కొట్టిన స్కూల్ పిల్లల ఆటో ఘటన శనివారం ఉదయం తణుకు రూరల్ మండలం తేతలి గ్రామంలో జరిగింది. తణుకు రూరల్ ఎస్ఐ కె.చంద్రశేఖర్ తెలిపిన వివరాలివి.. ఉండ్రాజవరం మండలం వడ్లూరుకు చెందిన గొర్రెల సత్యనారాయణ శనివారం ఉదయం తణుకు మండలం తేతలిలో పాలు అమ్ముకునేందుకు వెళ్లి జాతీయరహదారి నుంచి ఇంటింటికి వెళ్తుండగా వేగంగా వచ్చిన ఆటో ఢీకొని బోల్తా పడింది. ఈ ఘటనలో సైక్లిస్టుపాటు ఆటోలో ప్రయాణిస్తున్న ఎనిమిది మంది విద్యార్థుల్లో ఇద్దరికి స్వల్ప గాయాలైనట్లు తెలిపారు. గాయపడిన విద్యార్థినులు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సైక్లిస్టుకు కంటిపైన, ముఖంపై గాయాలు కావడంతో బాధితుడి ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్ మిద్దే వెంకన్నపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ ప్రమాదానికి కారకుడైన ఆటో డ్రైవర్ దివ్యాంగుడు కావడంతో అతడికి డ్రైవింగ్ లైసెన్స్ లేదని ఎస్ఐ తెలిపారు.

ఆర్టీసీ బస్సు నుంచి జారిపడ్డ వృద్ధురాలు

- నుజ్జునుజ్జయిన కాలు.. విర్డ్ ఆసుపత్రికి తరలింపు



తీవ్రగాయాలైన వృద్ధురాలితో కుటుంబ సభ్యులు

ద్వారకాతిరుమల, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): చినవెంకన్నను దర్శించుకుని తిరుగు ప్రయాణంలో స్వగ్రామానికి వెళ్లేందుకు ఏలూరు ఆర్టీసీ బస్సు ఎక్కిన ఓ వృద్ధురాలు అదుపుతప్పి జారి కిందపడింది. బస్సు వెనుక టైరు ఆమె కాలుమీద నుంచి వెళ్లడంతో నుజ్జునుజ్జు తీవ్రగాయాలపాలైంది. బాధితురాలు, ఆమె బంధువుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. ఈ విషయం గుర్తించిన బస్సు డ్రైవర్ కొంతదూరం వెళ్లిన తర్వాత బస్సును ఆపివేశాడు. స్థానికులు తెలిపిన వివరాలివి.. మచిలీపట్నం రెవెన్యూ డివిజన్‌లోని చల్లపల్లికి చెందిన కొణతం వీరమ్మ తన బంధువులతో కలిసి చినవెంకన్న దర్శనార్థం ద్వారకాతిరుమలకు వచ్చింది. దర్శనానంతరం తిరుగుప్రయాణంలో పాత బస్టాండ్ వద్ద బస్సెక్కింది. బస్సు రద్దీగా ఉండడంతో ఆమె ఫుట్‌బోర్డు నుంచి జారికింద పడింది. దీన్ని గమనించని డ్రైవర్ బస్సును నడిపేసరికి వెనుక టైర్లు ఆమె ఎడమకాలుపై నుంచి వెళ్లింది. ఆమెను బంధువులు విర్డ్ ఆసుపత్రికి తరలించారు. ఆర్టీసీ బస్సును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

లారీ ఢీకొని వివాహిత మృతి

- భర్త , ముగ్గురు పిల్లలకు స్వల్పగాయాలు

ఏలూరు క్రైం, నవంబరు1(ఆంధ్రజ్యోతి):మోటారుసైకిల్‌పై ఓ కుటుంబం వెళ్తుండగా వెనుక నుంచి లారీ అతివేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో మోటారుసైకిల్‌పై వెనుక కూర్చున్న భార్య మరణించగా, భర్త, పిల్లలు స్వల్పగాయాల పాలయ్యారు. ఏలూరు రూరల్ మండలం మహేశ్వరపురానికి చెందిన మద్దాల నాగేంద్రబాబుకు భార్య ఝాన్సీ, ముగ్గురు పిల్లలు ఉన్నారు. అదే గ్రామ సమీపంలో ఏలూరుకు చెందిన ఒక రైతు చేపల చెరువుపై కాపలాదారునిగా పనిచేస్తున్నారు. శనివారం ఒకటో తేదీ కావడంతో జీతం తీసుకుని సరుకులు కొని తెచ్చుకోవడానికి కుటుంబసభ్యులతో బైక్‌పై ఏలూరుకు శనివారం వస్తున్నాడు. మార్గమధ్యలో మాదేపల్లిరోడ్డు సుంకరవారితోట సమీపంలోని అమ్మవారి ఆలయం వద్ద వెనుకనుంచి అతి వేగంగా లారీ వచ్చి ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఝాన్సీ(25) తలరోడ్డుకు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. నాగేంద్రబాబు, ముగ్గురు పిల్లలు స్వల్పగాయాల పాలయ్యారు. సమాచారం అందుకున్న ఏలూరు రూరల్ ఎస్ఐ బి.నాగబాబు తన సిబ్బందితో ఘటనా స్థలాన్ని పరిశీలించారు. లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

వివాహితను నిర్బంధించి వేధింపులు.. ఐదుగురిపై కేసు నమోదు

జంగారెడ్డిగూడెం,నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : పట్టణానికి చెందిన చిన్ని అమృతవల్లి అనే వివాహితను గదిలో నిర్బంధించి వేధింపులకు గురిచేసిన ఘటనలో ఆమె భర్త, అత్తమామలతో పాటు మరో ఇద్దరిపై బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎస్‌కే.జబీర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలివి.. పట్టణానికి చెందిన చిన్ని రంజిత్‌కుమార్‌తో అమృతవల్లికి సుమారు రెండేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఏడాది బాబు ఉన్నాడు. బాధితురాలు అమృతవల్లి కొంతకాలం క్రితం తన పుట్టిల్లు పోలవరం వెళ్లింది. కొద్ది రోజుల తరువాత జంగారెడ్డిగూడెంలోని అత్తింటికి వచ్చింది. అప్పటి నుంచి ఆమెతో పాటు బాబును గదిలో పెట్టి నిర్బంధించి తన అత్త, మామలు వారి పెద్ద కుమారుడితో కాపురం చేసి పిల్లల్ని కనాలని మాట్లాడుతూ వేధించినట్లు తెలిపారు. బాధితురాలు ఒప్పుకోకపోవడంతో మంచినీరు, ఆహారం పెట్టకుండా చిత్రవధకు గురిచేశారు. పోలీసుల సహకారంతో కుటుంబ సభ్యులు ఆమెను గది నుంచి విడిపించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు భర్త రంజిత్ కుమార్, అత్త, మామలు, బావ, తోటి కోడలుపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో హెల్త్ సూపర్‌వైజర్‌కు గాయాలు

జంగారెడ్డిగూడెం రూరల్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో హెల్త్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న వ్యక్తి గాయాలపాలయ్యాడు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని డాంగేనగర్ పీహెచ్‌సీలో హెల్త్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న గుళ్ళ మహాలక్ష్మయ్య విధుల్లో భాగంగా శనివారం మధ్యాహ్నం తాడువాయి పీహెచ్‌సీకి ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి వస్తుండగా ఫారెస్టు చెక్ పోస్టు వద్ద ముందు వెళ్తున్న లారీ అకస్మాత్తుగా బ్రేక్ కొట్టడంతో ఢీ కొట్టాడు. అతడి తల రోడ్డుకు తగలడంతో స్థానికులు జంగారెడ్డిగూడెం ఆసుపత్రికి తరలించారు.



ఏలూరులో ర్యాలీ నిర్వహిస్తున్న ఏసీబీ అధికారులు, సిబ్బంది

'లంచం అడిగితే ఫిర్యాదు చేయండి'

ఏలూరు క్రైం, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే వెంటనే ఫిర్యాదు చేయాలని అవినీతి నిరోధక శాఖ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా డీఎస్పీ సుబ్బరాజు సూచించారు. అవినీతికి వ్యతిరేక ప్రచారంలో భాగంగా గత నెల 27 నుంచి ఈనెల 2 వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈమేరకు శనివారం ఏలూరు నగరంలో బస్టాండ్, ప్రభుత్వ కార్యాలయాలు పలు ప్రాంతాల్లో బ్యానర్లతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు అవినీతి నిరోధకశాఖ ఆధ్వర్యంలో ఏసీబీ ఇన్‌స్పెక్టర్ ఎం.బాలకృష్ణ, కె.శ్రీనివాసు పర్యవేక్షణలో ఏసీబీ సిబ్బంది అవినీతికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసేందుకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలో పలు కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద, ముఖ్యమైన సెంటర్లలో ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ (1064), అవినీతి నిరోధక శాఖ పోస్టర్ల ద్వారా ప్రచారం నిర్వహించామన్నారు. విద్యార్థులకు 'అవినీతిని అరికట్టడంలో ప్రభుత్వం, ప్రజలు, విద్యార్థుల పాత్ర' అను అంశంపై వక్తృత్వ పోటీలు, వ్యాసరచన పోటీలను నిర్వహించామన్నారు. అవినీతిపై ఏలూరు అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ 94404 46157, ఇన్‌స్పెక్టర్లు 94404 46158, 94404 46159 నంబర్లలో ఫిర్యాదు చేయవచ్చన్నారు.

రెండు కోళ్ల వ్యర్థాల వాహనాల పట్టివేత

పెదపాడు, నవంబరు1(ఆంధ్రజ్యోతి):చేపల చెరువుల్లో మేతగా వేసేందుకు వాహనాల్లో కోళ్ల వ్యర్థాలను తీసుకువస్తుండగా అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేసి రెండు వాహనాలను పట్టుకున్నట్టు పెదపాడు ఎస్ఐ కట్టా శారదాసతీష్ తెలిపారు. పెదపాడు పరిధిలో గండిచెరువుగట్టు వద్ద, అందేఖాన్‌చెరువు వద్ద వాహనాలను, అందులోని కోళ్ల వ్యర్థాలను స్వాధీనం చేసుకుని, రెండు వాహనాలకు సంబంధించి యు.శివనాగేశ్వరరావు, గుర్రం యోహాన్, ప్రేమ్‌కుమార్, పవన్‌కుమార్, ఘంటశాల దుర్గారావు, రోహిత్ తదితరులపై పెదపాడు పోలీసులు కేసు నమోదు చేసి ఎస్ఐ దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మహిళలకు టైలరింగ్‌పై ఉచిత శిక్షణ

పెదపాడు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): వట్లూరు టీటీడీసీ (సత్రంపాడు) పక్కన గల యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ నుంచి 31 రోజుల పాటు ఉచితంగా మహిళలకు టైలరింగ్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. 18-45 సంవత్సరాలు మహిళలు అర్హులన్నారు. శిక్షణ కాలంలో ఉచితంగా వసతి, భోజన సదుపాయం. అభ్యర్థులు సంస్థ కార్యాలయంలో గాని, 95027 23561, 90140 40780, 08812-253975 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

నేత్రపర్వం.. శ్రీవారి ఏకాదశి ఉత్సవం

ద్వారకాతిరుమల, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): ఉభయ దేవేరులతో చిన వెంకన్నకు శనివారం రాత్రి క్షేత్ర పురవీధుల్లో జరిగిన ఏకాదశి ఉత్సవం భక్తు లను అలరించింది. ముందుగా ఆలయంలో స్వామి, అమ్మవార్లను తొళక్కవాహనంపై ఉంచి ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. అనం తరం మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన రాజగోపురం మీదుగా అట్టహాసంగా తిరువీధులకు తీసుకొచ్చారు. ప్రతీ ఇంటి ముందు భక్తులు స్వామివారి మూర్తులకు హారతులు పట్టారు.



మంత్రి నిమ్మలకు స్వాగతం పలుకుతున్న పరిమి సత్తిపండు, తదితరులు

మంత్రి 'నిమ్మల'కు ఘన స్వాగతం

జంగారెడ్డిగూడెం/కొయ్యలగూడెం/జీలుగుమిల్లి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : పోలవరం నియోజకవర్గం వేలేరుపాడు పర్యటనలో భాగంగా రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడును టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. శనివారం ఈమేరకు స్థానిక టీడీపీ సీనియర్ నాయకుడు పరిమి సత్తిపండు గృహానికి శనివారం ఆయన విచ్చేశారు. అల్పాహారం అనంతరం టీడీపీ నాయకులు మంత్రిని కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొండ్రెడ్డి కిశోర్ జంగారెడ్డిగూడెం-ఏలూరు రోడ్డు పరిస్థితి ఘోరంగా ఉందని, సీఎం చంద్రబాబు దృష్టికి సమస్యను తీసుకువెళ్లి పరిష్కరించాలని విన్నవించారు. ఆప్కాబ్ ఛైర్మన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ, డీఎస్పీ యు.రవిచంద్ర, జడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, కార్పొరేషన్ డైరెక్టర్లు నంబూరి రామచంద్రరాజు, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు, నాయకులు పాల్గొన్నారు.

● కొయ్యలగూడెం మండలం బయ్యన్నగూడెంలో వేలేరుపాడు పర్యటన ముగించుకుని తిరిగి వస్తుండగా ఏఎంసీ మాజీ ఛైర్మన్ పారేపల్లి రామారావు ఇంటి వద్ద ఆగారు. ఈమేరకు కూటమి నాయకులు ఆయనకి ఘనస్వాగతం పలికి సత్కరించారు. డ్వాక్రా మహిళలు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మహిళలకు కూటమిప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని వివరించారు. టీడీపీ మండల అధ్యక్షుడు పారేపల్లి నరేశ్, జనసేన మండల అధ్యక్షుడు తోట రవి తదితరులు పాల్గొన్నారు.

● జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రి నిమ్మల రామానాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరిషాదేవితో సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, గోదావరి నది తీర ప్రాంతాల అభివృద్ధి వంటి అంశాలపై చర్చించుకున్నారు. జనసేన నాయకులు జి.రవికుమార్, కె.సాయి, పి.రాము ఉన్నారు.



రాయన్నపాలెంలో ఉపాధ్యాయులతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గోపీమూర్తి

'ఉపాధ్యాయుల సమష్టి కృషే ఎమ్మెల్సీ పదవి'

పెదవేగి, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులంతా సమష్టిగా అందించినదే ఈ ఎమ్మెల్సీ పదవి అని ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి అన్నారు. ఎంతో నమ్మకంతో తనను గెలిపించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలపడం కనీస ధర్మమని ఆయన చెప్పారు. ఎమ్మెల్సీగా గెలిచిన తరువాత కృతజ్ఞత పర్యటన యాత్రలో భాగంగా పెదవేగి మండలంలోని పాఠశాలలను శనివారం సందర్శించి, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. యూటీఎఫ్ పెదవేగి మండలశాఖ అధ్యక్షుడు తేరా ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి పోలిరెడ్డి వెంకటరమణ, కోశాధికారి మేకా లక్ష్మీనారాయణ, జిల్లా కౌన్సిలర్ మరీదు లక్ష్మణరావు, త్రినాథ్, రవిరాజు, బాషా, శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం, రాజేంద్ర, నాగార్జున, ఏసు పాల్గొన్నారు.

డీఈటీ రాధాకృష్ణకు పదవీ విరమణ సన్మానం



ఏలూరు సర్కిల్ డీఈటీ రాధాకృష్ణకు సత్కారం

ఏలూరుసిటీ, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌శాఖలో 37 సంవత్సరాలుగా పలు హోదాలలో పనిచేసి ఏపీఈపీడీసీఎల్ ఏలూరు సర్కిల్ డీఈటీగా పనిచేస్తూ శుక్రవారం పదవీ విరమణ చేసిన పి. రాధాకృష్ణను విద్యుత్ శాఖ ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ సేవలను ఎస్‌ఈ పి.సాల్మన్‌రాజు కొనియాడారు. ఈ సందర్భంగా డీఈటీ రాధాకృష్ణ దంపతులను ఎస్‌ఈ సాల్మన్‌రాజుతో పాటు విద్యుత్ శాఖ ఈఈలు, ఏడీఈలు, ఇతర ఉద్యోగులు సన్మానించారు. సత్కార సభలో రిటైర్డ్ సీజీఎం రవీంద్రబాబు, భీమవరం రిటైర్డ్ ఎస్‌ఈ ఎ.రఘునాథబాబు, విద్యుత్ శాఖ యూనియన్స్ సభ్యులు, అసోసియేషన్ సభ్యులు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ఇంత చక్కటి అవకాశం ఇచ్చిన సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ ఎస్‌ఈ సాల్మన్‌రాజుకు జేఏసీ నేతల సత్కారం

ఏలూరు రూరల్, నవంబరు 1, (ఆంధ్రజ్యోతి) : మొంథా తుఫాన్ నేపథ్యంలో సత్వర చర్యలు చేపట్టి నూరుశాతం విద్యుత్‌ని సకాలంలో పునరుద్ధరించినందుకు సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఎస్‌ఈ సాల్మన్‌రాజును జేఏసీ నాయకులు శనివారం ఘనంగా సత్కరించారు. విద్యుత్ జేఏసీ కంపెనీ నాయకులు తురగా రామకృష్ణ, భూక్యా నాగేశ్వరరావు, సీహెచ్ సాయిబాబా, జిల్లా నాయకులు ఎం.రమేష్, వి. రాము, కె.సంజయ్, డివిజన్ నాయకులు పి.శ్రీనివాస్, కె.కృష్ణకుమార్, జి. నాగేశ్వరరావు ఆసిఫ్, జి.రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

కార్పెంటర్స్ రాష్ట్ర నేత దుర్గాప్రసాద్ సంతాప సభ

ఏలూరు రూరల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి):ఆంధ్రప్రదేశ్ కార్పెంటర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల దుర్గాప్రసాద్ లేని లోటు తీర్చలేనిదని, ఆయన మరణం విచారకరమని పలు విశ్వ బ్రాహ్మణ కార్పెంటర్స్ యూనియన్ నాయకులు నివాళులర్పించారు. అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందిన దుర్గాప్రసాద్ సంతాపసభ స్థానిక పవర్‌పేటలోని సంఘ కార్యాలయంలో శనివారం కర్రి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఏపీ విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం ప్రధాన సంచాలకులు అప్పల భక్తుల శివకేశవరావు మాట్లాడుతూ దుర్గాప్రసాద్ ఆకాంక్షలకు అనుగుణంగా సభ్యులందరి ఐక్యతను కాంక్షిస్తూ సంఘాలు నడిపినప్పుడే వారికి నిజమైన నివాళి అన్నారు. బీసీ నాయకులు లక్కోజు గోపి, విశ్వబ్రాహ్మణ సంఘాలు, సంస్థల నాయకులు, యలబాలకృష్ణ పొట్నూరి శివరావు, పెసరగంటి త్రిమూర్తులు, సింహాద్రి భృంగాచార్యులు, కెళ్ళ దుర్గాప్రసాద్, మానేపల్లి నాగేశ్వరరావు, కొత్తల శివకుమార్ పాల్గొన్నారు.

నిర్వాసితులకు గ్రీవెన్స్ సెల్

(5వ పేజీ తరువాయి)

నెరవేరుస్తోందన్నారు. ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులను జగన్ మోసం చేస్తే కూటమి ప్రభుత్వం నిధులు విడుదల చేసి పరిహారాలు జమ చేస్తూ నిర్వాసితుల కళ్లల్లో వెలుగులు నింపుతోందన్నారు. రాష్ట్రాభివృద్ధి చెందాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగకల్పన చేయాలన్నా కూటమి ప్రభుత్వానికే సాధ్యమని ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. ఐదేళ్ల పాలన చేసిన జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ విమర్శించారు. పోలవరం కారణంగా తాము నష్టపోతున్నామని తెలిసి రాష్ట్రాభివృద్ధికి త్యాగం చేసిన పోలవరం నిర్వాసితులు త్యాగధనులని కలెక్టర్ వెట్రిసెల్వి కొనియాడారు. ఏ ఒక్క నిర్వాసితులకు అన్యాయం జరగకుండా ప్రతీ ఒక్కరికి పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్ ప్రశాంతి, పోలవరం అడ్మినిస్ట్రేటర్ అభిషేక్, జేసీ అభిషేక్‌గౌడ, ఆర్డీవో రమణ, వేలేరుపాడు, కుక్కునూరు మండలాల టీడీపీ అధ్యక్షులు అమరవరపు అశోక్, ములిశెట్టి నాగు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వాసితులకు చెక్కుల పంపిణీ చేశారు. నిర్వాసితులను ఆదుకుంటున్న ప్రధాని, సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.



ఏలూరు, దుగ్గిరాల, కె.గోవరం, ద్వారకాతిరుమలలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యేలు బడేటి చంటి, చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్‌కుమార్, మద్దిపాటి వెంకట్రాజు

పేదలకు మేలు చేయడమే లక్ష్యం

» ఎమ్మెల్యే బడేటి చంటి

» జిల్లాలో పింఛన్ల పంపిణీ సందడి

ఏలూరుటూటౌన్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): పేదలకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. శనివారం స్థానిక 46వ డివిజన్‌లో పింఛన్ల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. అర్హులైన లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా ఇళ్లకు వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని పింఛన్లు అందజేశారు. క్లస్టర్ ఇన్‌చార్జి మల్లెపు రాము, డివిజన్ ఇన్‌చార్జి రామ్‌లక్ష్మణ్ బ్రదర్స్, సీనియర్ నాయకులు ఇసుకపల్లి తాతారావు, ఆర్‌టీసీ జోనల్ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, దాసరి అంజనేయులు, ఇడా ఛైర్మన్ శివప్రసాద్, ఏఎంసీ ఛైర్మన్ పార్థసారథి, టీడీపీ నగర అధ్యక్షుడు చోడే వెంకటరత్నం, కమిషనర్ భానుప్రతాప్, కోఆప్షన్ సభ్యులు ఎస్‌ఎంఆర్ పెదబాబు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా ప్రభుత్వం : చింతమనేని

● పెదవేగి/పెదపాడు/దెందులూరు: కూటమి ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదవేగి మండలం దుగ్గిరాల, పెదపాడు మండలం కలపర్రు, ఏపూరు, అప్పనవీడు గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు పింఛన్లను అందించారు. దుగ్గిరాల గ్రామ సర్పంచ్ గుంజా క్రీస్తుమణి మధుబాబు, మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్, ఈడ్పుగంటి అనిల్, పార్టీ నాయకులు పాల్గొన్నారు. పెదపాడు మండలంలో 90 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేశారు. దెందులూరు మండలంలోని 17 పంచాయతీల పరిధిలో 9,368 మందికి గాను 8,400 మందికి పింఛన్లు అందించామని, 93 శాతం పూర్తి చేశామని దెందులూరు ఎంపీడీవో భీమరాజు, టీడీపీ మండల అధ్యక్షుడు మాగంటి నారాయణప్రసాద్ తెలిపారు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు మోతుకూరి నాని, నాగనబోయిన సత్యనారాయణ కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

లింగపాలెం/జంగారెడ్డిగూడెం/కామవరపుకోట : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ అన్నారు. లింగపాలెం మండలం కె.గోకవరంలో స్థానిక నాయకులతో కలిసి పింఛన్లను అందించారు. ప్రతి నెలా పింఛన్లు అందుతున్నాయా? అంటూ వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ధర్మాజీగూడెం ఉన్నతపాఠశాల ఉపాధ్యాయుడు ఎ.సాయిరాజు పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని పలు వార్డుల్లో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొండ్రెడ్డి కిషోర్, టీడీపీ నాయకులతో కలిసి పింఛన్లను అందించారు. నాయకులు పెనుమర్తి రామకుమార్, బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, చెరుకూరి శ్రీధర్, గెడా సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. కామవరపుకోట మండలంలోని పలు గ్రామాల్లో శనివారం పింఛన్లను టీడీపీ మండల అధ్యక్షుడు ఏలూరి హరిరామకృష్ణ, మాజీ జడ్పీటీసీ ఘంటా సుధీర్‌బాబు, కూటమి నేతలు నెక్కలపు సూర్యనారాయణ, బచ్చు ముత్యాలరావు, గోధుమ నాగేశ్వరరావు తదితరులు అందజేశారు. తడికలపూడిలో పింఛన్లను సచివాలయ కార్యదర్శి కె.నాగరాజు ఆధ్వర్యంలో అందించారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ద్వారకాతిరుమల: ప్రతీ నెలా మొదటి తేదీన ఇంటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేస్తోందని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. ద్వారకాతిరుమలలో ఆయన శనివారం పలువురికి పింఛన్లను పంపిణీ చేశారు. కూటమి నేతలు పాల్గొన్నారు.

ఇష్టంతో చదవాలి : కలెక్టర్ వెట్రి సెల్వి



విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్

వేలేరుపాడు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి విద్యార్థినిలకు ఉద్బోధించారు. మండలంలోని కస్తూరిబా బాలికా విద్యాలయాన్ని శనివారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులకు నిర్వహిస్తున్న బోధనా విధానాన్ని ఆమె పరిశీలించి మాట్లాడారు. విద్యద్వారానే అభివృద్ధి సాధ్యమని, ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు ఇష్టంతో చదవాలని సూచించారు. తరగతి గదిలో విద్యార్థినిలు ఏ సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని ప్రత్యేక బోధన తరగతులు నిర్వహించాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. జంగారెడ్డిగూడెం ఆర్డీవో రమణ, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం



శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘ నాయకులు

చింతలపూడి,నవంబరు1(ఆంధ్రజ్యోతి): అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగ ఫలితమే దేశంలో భాషా సంయుక్త రాష్ట్రాలు వెలిశాయని ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా గాంధీ సెంటర్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘ నాయకులు అడపా శ్రీనివాసరావు, కొనకళ్ళ ప్రసాద్, చిట్లూరి రాజాబాబు, సీహెచ్.అబ్బయ్య, జల్లిపల్లి ప్రసాద్, కేతేపల్లి చందు, టి.అప్పారావు, ఎ.శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

● ఏలూరు రూరల్ : ఏలూరు వసంత మహల్ సెంటర్ వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. మద్దుల పవన్‌కుమార్, బొలిశెట్టి సురేష్, చక్క శ్రీనివాస్, అర్బన్ జిల్లా అధ్యక్షులు చలువాది శివకృష్ణ, బ్రహ్మయ్య, కార్యదర్శి నంగులూరి సత్యనారాయణ, కోశాధికారి నున్న శ్రీనివాస్, దేశ నరసింహరావు, బచ్చు మురళి పాల్గొన్నారు.

● హిందూ యువజన సంఘం (వైఎంహెచ్‌ఏ) ఆధ్వర్యంలో ఏలూరు వైఎంహెచ్‌ఏ హాలులో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడు యర్రా సోమలింగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కేవీ సత్యనారాయణ, కోశాధికారి కానాల బాల వెంకట రమేష్, కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షుడు యిరదల ముద్దుకృష్ణ ప్రధాన కార్యదర్శి మజ్జి సూర్యకాంతరావు, సంస్థ గౌరవ అధ్యక్షుడు అంబికా రాజా, వేణుగోపాల్ లునాని, తదితరులు పాల్గొన్నారు.

● భీమడోలు : భీమడోలు ఏఎంసీ కార్యాలయంలో ఏఎంసీ ఛైర్మన్ శేషపుగిరి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కూటమి నేతలు పుల్లయ్య నాయుడు, కరణం పెద్దిరాజు, కె ప్రసాద్, ప్రవీణ్‌పటేల్‌పాల్గొన్నారు.

● లింగపాలెం : లింగపాలెం మండలంలో అన్ని పాఠశాలలతో పాటు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు కందుల శీతారామయ్య, బీఎన్‌బీఎస్ ప్రకాశరావు, మన్యం పుల్లేశ్వరావు, ఎస్. బలరామకృష్ణ, ఎస్.గంగాధరరావు, హెచ్‌ఎం సీహెచ్ రత్నాకర్, బీఈ రాణి పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



దేవుని వాక్యాన్ని అందిస్తున్న జాన్ ఎస్‌డీ రాజు

ఘనంగా ఐసీఎం చర్చి వార్షికోత్సవం

ఏలూరుటూటౌన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ క్రిస్టియన్ మిషన్ చర్చి (ఐసీఎం) 128వ వార్షికోత్సవం ఆల్ సెయింట్స్ ఐసీఎం చర్చి సెంతడ్రల్ అంతర్జాతీయ కార్యాలయంలో శనివారం జరిగింది. మోస్ట్ రెవరెండ్ బిషప్ జాన్ ఎస్‌డీ రాజు అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవంలో వేలాది మంది సంఘస్థులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈఎస్‌ఐ చర్చి డీనరి ఛైర్మన్ రెవరెండ్ బొల్లవరపు వివేకనంద్ వాఖ్య పరిశీలన చేశారు. పలు రాష్ట్రాల నుంచి ఐసీఎం సంఘాల పీఠాధిపతులు, పాస్టర్లు, మాజీ ట్రస్ట్‌బోర్డు సెక్రటరీ డాక్టర్ ఎస్.చర్చిల్ డేనియల్, తల్లుల సమాజం అధ్యక్షురాలు రోజిజాన్, కృష్ణా గోదావరి ట్రస్ట్ బోర్డు ట్రెజరర్ రెవరెండ్ డి.ఏసురత్నం, సెక్రటరీ ఎన్‌వైవీ ప్రసాద్, ఆర్.డేవిడ్, జాకబ్‌రాజు, వెరి రెవరెండ్ సామ్‌సన్ పాల్గొన్నారు. బిషప్ తండ్రి జాన్‌ఎస్‌డీ రాజు ప్రార్థన దీవెనలతో ముగించారు.

హక్కుల కోసం పోరాడాలి

జంగారెడ్డిగూడెం, నవంబరు1(ఆంధ్రజ్యోతి):మున్సిపల్, ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే పర్మినెంట్, కాంట్రాక్టు , అవుట్‌సోర్సింగ్ కార్మికులు తమ హక్కుల కోసం పోరాటం చేయాలని ఏపీ ఎంప్లాయీస్ ఫెడరేషన్(ఏపీ ఎంఈఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రవికుమార్ అన్నారు. శనివారం గౌడ సంఘం భవనంలో ఏపీ ఎంఐఎఫ్ సమావేశం కూనపాముల విఘ్నేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పలు కార్మిక సంఘాలకు రాజీనామా చేసి సుమారు వంద మంది పారిశుధ్య కార్మికులు ఏపీ ఎంఈఎఫ్‌లో చేరినట్లు విఘ్నేష్ తెలిపారు. ఏపీ ఎంఐఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈ.మధుబాబు, రాష్ట్ర గౌరవ సలహాదారుడు ఎస్.శంకరరావు, మునిసిపల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ ఉద్యోగుల సమ్మె తాత్కాలిక వాయిదా

ఏలూరుకార్పొరేషన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మునిసిపల్ ఉద్యోగులు, కార్మికులు తలపెట్టిన సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసినట్టు ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రి శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి.కిషోర్, యు.హేమశంకర్ తెలిపారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ వాస్తవానికి ముందుగా నవంబరు మూడు నుంచి సమ్మెకు పిలుపునిచ్చామన్నారు. మొంథా తుఫాను నేపథ్యంలో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసినట్టు చెప్పారు. సీపీఐ నాయకులు వరప్రసాద్, ఇందిర, హకీమ్, దొడ్డిగర్ల నాగబాబు, సతీష్ పాల్గొన్నారు.

8,9న రైతు సంఘం జిల్లా మహాసభలు

జంగారెడ్డిగూడెంరూరల్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): జంగారెడ్డిగూడెంలో ఈనెల 8, 9 తేదీల్లో జరిగే ఏపీ రైతు సంఘం జిల్లా మహా సభలను విజయవంతం చేయాలని సంఘ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం మైసన్నగూడెం గ్రామంలో రైతు సంఘం మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా గత నెలలో వాయిదా పడిన సంఘ జిల్లా మహాసభలు జంగారెడ్డిగూడెంలో నిర్వహిస్తున్నామన్నారు. సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు సిరిబత్తుల సీతారామయ్య, జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాక్ అసెంబ్లీకి నియోజకవర్గాల్లో ఎంపికలు

ఏలూరుఅర్బన్, నవంబరు1(ఆంధ్రజ్యోతి): భార త రాజ్యాంగ దినోత్సవాన్ని (నవంబరు 26) పురస్కరిం చుకుని రాష్ట్రంలోని ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక విద్యార్థి చొప్పున ఎంపికచేసి ఈనెల 24 నుంచి 26వరకు అమరావతి శాసనసభలో నిర్వహించే స్టూడెంట్ అసెంబ్లీ-మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి పంపేందుకు శనివారం జిల్లావ్యాప్తంగా పోటీలు నిర్వహించారు. ఒక్కో మండలం నుంచి ముగ్గురు చొప్పున విద్యార్థులతో వ్యాసరచన, ప్రసంగం పోటీలను నిర్వహించి ప్రతిభకనబరిచిన వారికి క్విజ్ పోటీ ద్వారా నియోజకవర్గానికి ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేశారు. ఈవిధంగా నియోజకవర్గానికి ముగ్గురుచొప్పున ఎంపికైన విద్యార్థులనుంచి తుదిగా ఒకరిని ఎంపిక చేసేందుకు పోటీని అమరావతిలో ఈనెల 24న నిర్వహిస్తారని సమగ్రశిక్షా జిల్లా అధికారులు వెల్లడించారు. ఆ ప్రకారం శనివారం ఉమ్మడి జిల్లాలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీలు నిర్వహించి, నియోజకవర్గానికి ముగ్గురు చొప్పున విద్యార్థులను ఎంపిక చేశారు. వీరందరికీ అదనపు తర్ఫీదునిచ్చి రాష్ట్రస్థాయి పోటీకి పంపిస్తామన్నారు. శనివారం జిల్లాలో జరిగిన నియోజకవర్గ స్థాయి పోటీలను విద్యాశాఖ, సమగ్రశిక్షా జిల్లా అధికారులు, డీవైఈవోలు, సెక్టోరల్, అసిస్టెంట్ సెక్టోరల్ అధికారులు పర్యవేక్షించారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు

టి.నరసాపురం, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): మక్కినవారిగూడెం గ్రామంలో ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకుడు మల్లెల సత్యనారాయణ ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం యూనియన్ అధ్యక్షుడు కాళహస్తి సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ చింతలపూడి ఏరియా గౌరవ అధ్యక్షుడు రాజు మాట్లాడారు. ప్రధాని మోదీ కార్మికులకు అవసరమైన 44కార్మిక చట్టాలను కోడ్‌లుగా మార్చి లక్షలాది మంది కార్మికులకు ద్రోహం చేశారని విమర్శించారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తుంటే ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు నోరుమెదపక పోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనియన్ కార్యదర్శి కృష్ణారావు, సభ్యులు ఇడా పేరయ్య, ఏకాంబరం, శ్రీను, నూతి నాగరాజు, పాలకొల్లు మూర్తి, బండారు కాశీ, తదితరులు పాల్గొన్నారు.

130 మంది నిరాశ్రయులకు రూ.1.20 లక్షలు అందజేత

భీమడోలు, నవంబరు1(ఆంధ్రజ్యోతి): భీమడోలు మండలంలో తుఫాన్ ప్రభావంతో నిరాశ్రయులైన 130 మందికి లక్షా 20 వేల రూపాయలు నగదును అందజేశామని తహసీల్దార్ రమాదేవి తెలిపారు. భీమడోలు, అంబరుపేట, దుద్దేపూడి, గుండుగొలను గ్రామాల్లో 72 కుటుంబాలకు చెందిన 130 మందికి చెక్కులు పంపిణీ చేశారు. వడ్లపట్లలో జరిగిన చెక్కుల పంపిణీలో ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాం జనేయులు, నేతలు పాల్గొన్నారు.

పోలీసులు ఆరోగ్యంగా ఉంటేనే మెరుగైన సేవలు



రక్తదానం చేస్తున్న సిబ్బంది.. పరిశీలిస్తున్న ఏఎస్పీ

ఏలూరు క్రైం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : పోలీస్ సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే సమాజానికి మెరుగైన సేవలు అందించగలుగుతారని జిల్లా అదనపు ఎస్పీ ఎన్ సూర్యచంద్రరావు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఏలూరు అమీనాపేటలో ఉన్న పోలీస్ కల్యాణమండపంలో రక్తదాన శిబిరాన్ని, వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నిరంతరం విధుల్లో ఉంటే పోలీసులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ఏఆర్ డీఎస్పీ బి.చంద్రశేఖర్, ఏలూరు వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ, త్రీటౌన్ సీఐ వి.కోటేశ్వరరావు, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ ఎం.సుబ్బారావు, పోలీస్ యూనిట్ వైద్యులు డాక్టర్ ప్రవీణ్, వాసన్ ఐ.హాస్పటల్ డాక్టర్ నితిన్, రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాక్టర్ ప్రసాద్, రెడ్‌క్రాస్ వైద్యులు శాస్త్రి, గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి డాక్టర్ సోని మోహన్, ఆంధ్రా హాస్పటల్ డాక్టర్ హేమంత్, డాక్టర్ స్వరూపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డు ఆర్టీసీ ఉద్యోగులకు ఈహెచ్‌ఎస్ అమలు

ఏలూరు, నవంబరు1(ఆంధ్రజ్యోతి):ఆర్టీసీలో పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఆర్టీసీలో రిటైరైన ఉద్యోగులకు ఈహెచ్‌ఎస్ వర్తింప చేయాలని, 2020 జనవరి ఒకటి తర్వాత రిటైరైన వారికి ఈహెచ్‌ఎస్ వర్తింపు నిర్ణయం తీసుకోవడంపై ఉమ్మడి జిల్లా ఎన్జీవో సంఘ అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రిటైర్డు ఉద్యోగి భార్యకు కూడా ఉచిత వైద్యం, సూపరింటెండెంట్ కేడర్ వరకు రూ.38,572 ప్రీమియం చెల్లించాలని నిర్ణయిం చారన్నారు.



ఏలూరులో మద్యం దుకాణాన్ని తనిఖీ చేస్తున్న సీఐ ధనరాజ్

అనధికార మద్యం విక్రయిస్తే చర్యలు

ఏలూరు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): అనధికారిక మద్యం అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏలూరు ఎక్సైజ్ స్టేషన్ సీఐ జీఎస్ కృష్ణ ధనరాజ్ హెచ్చరించారు. ఏలూరు స్టేషన్ పరిధిలో టౌన్, ఏలూరు రూరల్, దెందులూరు, పెదపాడు, పెదవేగి మండలాల్లో అనధికారిక మద్యం అమ్మకాలు జరిపితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈమేరకు మద్యం షాపుల వద్ద మద్యం కొనుగోలు చేయాలని, ఏపీ సురక్షా యాప్ అమలు తీరును ఆయన శనివారం పలు షాపుల వద్ద పరిశీలించారు. నిర్ధేశిత ప్రమాణాలకు లోబడి నాణ్యమైన మద్యాన్ని వినియోగదారుడు పొందాలంటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి కొనుగోలు చేయాలని సూచించారు.

సీఆర్‌ఆర్ కాలేజీలో వక్తృత్వ పోటీలు

పెదపాడు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): వట్లూరు సర్‌సీఆర్ రెడ్డి మహిళా కళాశాలలో ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్ ఇన్ అసోసియేషన్ విత్ ఐక్యూఏసీ వారి ఆధ్వర్యంలో వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ముంబైకి చెందిన ఫోరం ఆఫ్ ఫ్రీఎంటర్‌ప్రైజెస్ సౌజన్యంతో 'భారతదేశాన్ని ప్రపంచ ఉత్పత్తి కేంద్రంగా తయారు చేయడం' అనే అంశంపై శనివారం నిర్వహించారు. 60 మంది విద్యార్థినులు పాల్గొనగా 17 మంది తుది పోటీకి ఎంపిక కాగా, వారిలో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఎస్.స్వాతి, ఎం.జి.ఎల్.ప్రవల్లిక, డి.పావని లకు రూ.25 వేలు, 15 వేలు, 10 వేలు చొప్పున సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ సరళ, వంకినేని భానుప్రకాష్, హిమబిందు అభినందించారు.

నేడు ఉచిత కేన్సర్ నిర్ధారణ శిబిరం

బుట్టాయగూడెం, నవంబరు 1(ఆంధ్ర జ్యోతి): బుట్టాయగూడెం విద్యారోహిణి పాఠశాలలో ఈనెల 2వ తేదీన బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వారిచే ఉచిత కేన్సర్ నిర్ధారణ వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు బీజేపీ నాయకుడు కె.రామకృష్ణ తెలిపారు. వ్యాధి నిర్ధారణ జరిగాక తెల్లరేషన్ కార్డు ఉన్న వారికి హైదరాబాద్‌లో చికిత్స పొందే అవకాశం ఉందన్నారు. ఏజెన్సీ వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

పూర్వవిద్యార్థుల సాయం

పెదవేగి, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): బెంచీలు లేక కూర్చోవడానికి విద్యార్థులు పడుతున్న అవస్థలను తెలుసుకున్న ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు బెంచీల కొనుగోలుకు రూ.43,400 నగదును అందించారు. పెదవేగి మండలం విజయరాయి జడ్పీ ఉన్నతపాఠశాలలో విద్యార్థులు కూర్చోవడానికి బెంచీలు లేకపోవడాన్ని ఉపాధ్యాయుడు ఎస్.శతారి గ్రామానికి చెందిన పూర్వవిద్యార్థుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన పాఠశాల పూర్వ విద్యార్థులు చింతాడ వెంకటేశ్వరరావు, తోకల లక్ష్మణరావు, సూద వెంకట రమణ, వాకా శ్రీనివాసరావు, భాస్కర ఫణికుమార్ బెంచీల ఏర్పాటుకు నగదును అందించారు.

మహిళ అదృశ్యంపై కేసు

టి.నరసాపురం, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): మహిళ అదృశ్యంపై కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎం.జయబాబు తెలిపారు. కొవ్వూరు మండలం పనకనమెట్ట గ్రామానికి చెందిన పసలపూడి కుమారి(52) గత నెల 15వ తేదీన తన తండ్రి ఆరోగ్యం బాగోలేదని చూడడానికి టి.నరసాపురం మండలం అప్పలరాజుగూడెం వచ్చింది. తండ్రి చనిపోవడంతో కార్యక్రమాలు ముగించుకుని అక్టోబరు 30వ తేదీ మధ్యాహ్నం ఇంటి నుంచి బయల్దేరి వెళ్లింది. అప్పటి నుంచి ఫోన్ చేస్తున్నప్పటికి స్విచ్‌ఆఫ్ అని వస్తుందని బంధువుల ఇళ్ల వద్ద ఆచూకీ తెలియలేదు. ఆ మేరకు తమ్ముడు జాలా విజయరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

మొంథా ముంపుపై డ్రోన్ సర్వే

నిడమర్రు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి) : మొంథా తుఫాన్ వల్ల కొల్లేరులో వరద ఉధృతిని పర్యవేక్షించడానికి శనివారం నిడమర్రు మండలం తహసీల్దార్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో రెవెన్యూ బృందం డ్రోన్ సర్వే నిర్వహించింది. కొల్లేరు తీర గ్రామాలైన తోకలపల్లి, బైనేపల్లి, ఆముదాలపల్లి గ్రామాల్లో పర్యటించి వరద ఉధృతిని అంచనా వేసి ఫొటోలు సేకరించారు. తహసీల్దార్ మాట్లాడుతూ తుఫాన్ సమయంలో వర్షపాతం తక్కువగా నమోదు కావడం వల్ల ప్రస్తుతం ప్రమాదస్థాయి ఏమి లేదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేశారు.

'మద్యం విక్రయాలు స్కాన్ విధానంలోనే'

నూజివీడు టౌన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): మద్యం విక్రయాలు సురక్ష యాప్ స్కాన్ విధానంలోనే జరగాలని ఎక్సైజ్ సీఐ మస్తానయ్య తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి మద్యం సీసాపై ఉన్న క్యూ ఆర్ కోడ్‌ను ఎక్సైజ్ సురక్ష యాప్‌తో స్కాన్ చేసి వినియోగదారులకు విక్రయించటం జరుగుతుందన్నారు. స్కాన్ విధానం పాటించని షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా మద్యం అక్రమ రవాణా, నకిలీ మద్యంపై సమాచారం 9440902462కు అందించాలని ఆయన కోరారు.

ఉచిత గ్యాస్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేయండి

ఆగిరిపల్లి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి ఉజ్వల యోజనలో ఉచిత గ్యాస్ కనెక్షన్లు పేదలకు అందించనున్నట్లు తహసీల్దార్ పీఎస్వీ ప్రసాద్ తెలిపారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్యాస్ కనెక్షన్లు కావలసినవారు స్థానిక గ్యాస్ ఏజెన్సీల్లో దరఖాస్తు చేసుకోవాలని, తెల్ల రేషన్ కార్డు కలిగి, ఇప్పటి వరకు గ్యాస్ కనెక్షన్‌లేని వారు ఈ పథకానికి అర్హులని అన్నారు.

ముదినేపల్లి తహసీల్దార్‌కు తుఫాన్ ఫైటర్ అవార్డు



ముదినేపల్లి, నవంబరు 1 (ఆంధ్ర జ్యోతి): మొంథా తుఫాన్‌ను ఎదుర్కొని ముదినేపల్లి మండలంలో ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించకుండా అప్రమత్తంగా ముందు జాగ్రత్తలు తీసుకున్న మండల తహసీల్దార్ లతీఫ్ పాషాకు ఉత్తమ తుఫాన్ ఫైటర్ అవార్డు లభించింది. ప్రభుత్వం ప్రకటిం చిన ఈ అవార్డును శనివారం సీఎం చంద్రబాబునాయుడు అమరావతిలో జరిగిన అభినందన కార్యక్రమంలో తహసీల్దార్‌కు అందజేశారు. మండలం లోని అన్ని శాఖల అధికార్లను సమన్వయం చేసుకుంటూ తుఫాను పరిస్థితు లను ఎదర్కోవడం, పునరావాస కేంద్రాల నిర్వహణ, కర్తవ్య నిర్వహణలో అంకిత భావంతో వ్యవహరించినందుకు ఏలూరు జిల్లా స్థాయిలో ముదినేపల్లి తహసీల్దార్‌కు ఈ అవార్డు దక్కింది.

రక్తదానంతో ప్రాణదాతలుగా మారండి



డీఎస్పీ ప్రసాద్ తదితరుల రక్తదానం

నూజివీడు టౌన్, నవంబరు 1(ఆంధ్ర జ్యోతి): రక్షక భటులు రక్తదానం చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమని నూజివీడు డీఎస్పీ కేవీవీఎన్వీ ప్రసాద్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం నూజివీడు ఏరియా ఆసుపత్రిలో నూజివీడు రూరల్, పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూజివీడు డీఎస్పీ ప్రసాద్ స్వయంగా రక్తదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతోమంది చిన్నారులు తలసేమియా వ్యాధితో బాధపడుతూ దినదినగండంగా ముందుకు సాగుతున్నారని అలాంటి వారిని ఆదుకునేందుకు, ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారి ప్రాణాలను నిలిపేందుకు ప్రతిఒక్కరూ ఆరునెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ ఓ కుటుంబాన్ని నిలబెట్టేందుకు ముందుకు సాగాలన్నారు. రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు, నూజివీడు రూరల్ సీఐ రామకృష్ణ, పట్టణ సీఐ సత్యశ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు

నూజివీడు టౌన్, నవంబరు 1 (ఆంధ్ర జ్యోతి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్‌పై దాడికి యత్నించిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో తలపెట్టిన నిరసన ర్యాలీకి నూజివీడు ఎమ్మార్పీఎస్ నాయకులు తరలివెళ్ళారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ తొమ్మండ్రు రుద్రయ్య, నూజివీడు అధ్యక్షుడు ఎం.రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులో హైదరాబాద్‌కు తరలివెళ్ళారు. ఆగిరిపల్లి ఇన్‌చార్జ్ కలపాల విలియమ్స్, అధ్యక్షుడు నల్లమోతు సన్ని, ఉపాధ్యక్షుడు చినబాబు, నాయకుడు ఎన్.కాంచనరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ 'మండవ'కు పురస్కారం



నూజివీడు టౌన్, నవంబరు 1 (ఆంధ్ర జ్యోతి): కృష్ణా వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ మండవ వెంకట బసవేశ్వరరావుకు అత్యుత్త మ ఉపాధ్యాయ పురస్కారం దక్కింది. విద్య, పరిశోధన రంగాల్లో ఆయన చేసిన కృషికి గాను ఫెడరేషన్ ఫర్ వరల్డ్ అకాడమిక్స్ బసవేశ్వరరావుకు డాక్టర్ మురళీమనోహర్ జోషి పేరిట ఈ అవార్డును అందించింది. టెక్నాలజీ, టీచింగ్, లెర్నింగ్, చాలెంజెస్ అండ్ ఆపర్చునిటీస్ పేరుతో ఎఫ్‌డబ్ల్యూఏ వార్షిక కాన్ఫరెన్స్‌ను నిర్వహించగా, ఈ వేదికగా మురళీమనోహర్ జోషి నుంచి ప్రశంసాపత్రాన్ని, మెడల్‌ను బసవేశ్వరరావు అందుకున్నారు. పలువురు ప్రొఫెసర్లు ఆయనను అభినందించారు.

మత్స్యకారులకు మంత్రి నిత్యావసరాల పంపిణీ

చాట్రాయి, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ కారణంగా నష్ట పోయిన మండలానికి చెందిన 161 మత్స్యకార కుటుంబాలకు శనివారం నర శింహారావుపాలెంలో బియ్యం, నిత్యావసర సరుకులను మంత్రి పార్థసారథి అందజేశారు. ఒక్కొక్కరికి 50 కేజీల బియ్యం, వంట నూనె, కందిపప్పు, బంగాళ దుంపలు, పంచదార మొదలైన నిత్యావసర సరుకులు అందజేశారు.

బాధిత రైతులకు అధికారులు సహకరించాలి

ముదినేపల్లి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు సహకరించాలని బీజేపీ ఏలూరు జిల్లా కో-కన్వీనర్ కోటప్రోలు కృష్ణారావు అన్నారు. మండలంలో దెబ్బతిన్న వరి పొలాలను ఆయన పార్టీ మండల నేతలతో కలసి పరిశీలించారు. ముదినేపల్లి, పెయ్యేరు, చిన పాలపర్రు తదితర గ్రామాల్లో నేలకొరిగిన వరి పైరును పరిశీలించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ నష్టాల వివరాల సేకరణలో అధికారులు, సిబ్బంది పంట నష్టపోయిన రైతులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా చూడాలన్నారు. పార్టీ మండల అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి, నాయకులు వత్తుమిల్లి ప్రసాద్, మీసాల సత్యనారాయణ, మొవ్వ ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

బాలికలు వ్యక్తిగత శుభ్రత పాటించాలి

ముసునూరు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): బాలికలు పౌష్టికాహారాన్ని తీసుకోవడంతోపాటు వ్యక్తిగత శుభ్రత పాటిస్తే ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తవని నూజివీడు ఐసీడీయస్ సీడీపీవో పి.విజయకుమారి అన్నారు. శనివారం చెక్కపల్లి జడ్పీ పాఠశాలలో కిశోరి వికాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పిల్లి ఏసుబాబుతో కలిసి ఆమె పోస్టర్లను ఆవిష్కరించారు. బాలికల్లో రక్తహీనత, ఐరన్ లోపం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్య వివాహాలుపై ఆమె అవగాహన కల్పించారు. ఎంపీడీవో మాట్లాడుతూ సోషల్ మీడియా పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

రాజ్యాంగ దినోత్సవంపై వ్యాసరచన పోటీలు

కైకలూరు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ దినోత్సవంపై కైకలూరు నియోజకవర్గ స్థాయిలో విద్యార్థులకు పోటీలు నిర్వహించినట్టు ఎంఈఓ డి. రామారావు తెలిపారు. శనివారం కైకలూరు మండల విద్యాశాఖ కార్యాలయంలో నియోజకవర్గంలోని 4 మండలాల్లోని 12 మంది విద్యార్థులకు రాజ్యాంగ దినోత్సవంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఆరుగురు గెలుపొందగా వారికి రాజ్యాంగంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ముగ్గురు విద్యార్థులు గెలుపొందగా వారిలో మొదటి స్థానం మండవల్లి మండలం లింగాల జడ్పీ హైస్కూల్ 9వ తరగ తి విద్యార్థి బి. ఆష్మితసాయి, ద్వితీయ, తృతీయ బహుమతులు కలిదిండి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు కె. వంశీ, అబ్దుల్ అస్మా గెలుపొందారు. నియోజకవర్గస్థాయిలో గెలుపొందిన ఈ ముగ్గురు విద్యార్థులు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంఈఓ-2 వి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	130, 139, 150
చికెన్ విత్ స్కిన్	250
చికెన్ స్కిన్‌లెస్	260

నెక్ కోడి గుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.475



నరసింహారావుపాలెంలో మంత్రి సారథి నివాళి



కైకలూరులో టీడీపీ నేతల నివాళి



రమణక్కపేట పాఠశాలలో అమరజీవికి నివాళి



ముదినేపల్లిలో ఆర్యవైశ్య సంఘ నాయకుల నివాళి

చిరస్మరణీయుడు పొట్టి శ్రీరాములు

» ఆంధ్ర రాష్ట్ర అవతరణ వేడుకల్లో మంత్రి సారథి » అమరజీవికి ఘనంగా నివాళులు

చాట్రాయి, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): తన ప్రాణ త్యాగంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించిన అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగుజాతికి చిరస్మరణీయుడని గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి కొని యాడారు. ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావ దినోత్సవం సంద ర్భంగా మండలంలోని నరసింహారావుపాలెం దళితవా డలో శనివారం అమరజీవి చిత్రపటానికి మంత్రి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండలం లోని తుమ్మగూడెం ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం గంపా వెంకట్రావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

ముసునూరు: మండలంలోని రమణక్కపేట జడ్పీ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం హెచ్‌ఎం రామకృష్ణారావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఎంఈవో బీవీఎస్ సుబ్బారావు, ఉపాధ్యాయులు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి అమరజీవి యైన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు అని, ఆయన త్యాగనిరతి నేటి యువతకు ఆదర్శప్రాయమని ఎంఈవో అన్నారు. పాఠశాల స్టాఫ్ సెక్రటరీ కొండయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కైకలూరు: అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మహోన్నతమని మండల టీడీపీ సమన్వయ కమిటీ కో-కన్వీనర్ బొమ్మనబోయిన విజయలక్ష్మి అన్నారు. కైకలూరులోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహారదీక్ష చేసి రాష్ట్రాన్ని సాధించారన్నారు. ఆయన త్యాగాలను నేటి యువత తెలుసుకోవాలన్నారు. జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు కేకే బాబు, ఎస్సీ సెల్ నాయకుడు వీరాబత్తిన సుధా, మైనార్టీ నాయకుడు ఎండీ ఉస్మాన్, డి. రామస్వామి, ముంగర సీత, గొట్టాపు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లి: భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు తన ప్రాణాలను త్యాగం చేశారని నాయకులు పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినో త్సవం సందర్భంగా శనివారం ముదినేపల్లిలో అమర జీవి పొట్టి శ్రీరాములుకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యం లో ఘన నివాళులర్పించారు. ఎస్‌ఐ వీరభద్రరావు, ముదినేపల్లి ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు మాడుగుల పూర్ణచంద్రరావు, సంఘ నాయకులు కొల్లిపర రఘురామన్, బీజేపీ నాయకుడు కారుమూరి వెంకటేశ్వరరావు, గౌతమ్ హైస్కూల్ హెచ్‌ఎం కేవీ సుబ్బారావు తదితరులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



వలసపల్లిలో పెన్షన్ అందజేస్తున్న గ్రామ టీడీపీ అధ్యక్షుడు సురేంద్ర

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

ముసునూరు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం సమర్థవంతగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకాన్ని అమలు చేస్తోందని టీడీపీ గ్రామ అధ్యక్షుడు మేదరమెట్ల సురేంద్ర అన్నారు. వలసపల్లిలో లబ్ధిదారులకు అధికారులతో కలిసి ఆయన పెన్షన్ సొమ్ము అందజేశారు. గోపవరంలో పీఏసీయస్ అధ్యక్షుడు ఉప్పలపాటి గణేష్, గుడిపాడులో టీడీపీ గ్రామ అధ్యక్షుడు మండలపు ధర్మరాజు, కాట్రేని పాడులో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గూడపాటి అజయ్‌కుమార్, చింతలవల్లిలో గ్రామ అధ్యక్షుడు కాటేపల్లి సురేంద్రబాబు, పాలడుగు నాగేంద్రబాబులు, అక్కిరెడ్డిగూడెంలో సర్పంచ్ పులిబళ్ళ లక్ష్మీ సత్యనారా యణ, గ్రామ టీడీపీ అధ్యక్షుడు బర్మా శ్రీనివాసరావు, బీసీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మానురాజు సురేష్, చెక్కపల్లిలో సర్పంచ్ రాధికా సత్యనారయణ, ఎంపీటీసీ కాటేపల్లి పుష్పావతి శ్రీనివాసరావు, గ్రామ టీడీపీ అధ్యక్షులు కాటేపల్లి సత్యనారాయణ అధికా రులతో కలసి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ అందజేశారు. మండలంలో తొలిరోజు 95 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తయినట్టు ఎంపీడీఈవో పిల్లి ఏసుబాబు తెలిపారు. పెన్షన్ల పంపిణీలో వెలుగు వీవోఏలు, సచివాలయ సిబ్బంది, వీఆర్వోల పాల్గొన్నారు.

ముదినేపల్లి: మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ శనివారం రికార్డు స్థాయిలో 98 శాతం పూర్తయింది. మండలంలో 8737 మంది పెన్షనర్లకు రూ. 3.67 కోట్లు పంపిణీ చేయాల్సి ఉండగా 8480 మందికి రూ. 3.60 కోట్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో వై రామకృష్ణ తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో నియోజకవర్గ టీడీపీ అధ్యక్షుడు చల్లగుళ్ళ శోభనాద్రిచౌదరి, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు దావు నాగరాజు, మండల బీసీ సెల్ కార్యదర్శి వీరంకి చక్రపాణి పెన్షన్లు పంపిణీ చేశారు.

టీడీపీ బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా పుల్లారావు



మంత్రి సారథితో పుల్లారావు

చాట్రాయి, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): టీడీపీ బీసీ సెల్ మండల అధ్యక్షుడుగా కృష్ణారావు పాలెం సర్పంచ్ చిమటబోయన పుల్లారావు నియమితులయ్యారు. నరసింహారావుపా లెంలో మంత్రి పార్థసారథి పుల్లారావుకు నియామక పత్రం అందజేశారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి పద విలో నియమించిన మంత్రి పార్థసారథికి, టీడీపీ నాయకులకు పుల్లారావు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో టీడీపీని బలోపేతం చెయ్యటానికి చిత్తశు ద్ధితో పాటుపడతానని పుల్లారావు తెలిపారు.

నిర్వాసితులకు గ్రీవెన్స్‌సెల్

(5వ పేజీ తరువాయి)

నెరవేరుస్తోందన్నారు. ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులను జగన్ మోసం చేస్తే కూటమి ప్రభుత్వం నిధులు విడుదల చేసి పరిహారాలు జమ చేస్తూ నిర్వాసితుల కళ్లల్లో వెలుగులు నింపుతోందన్నారు. రాష్ట్రాభివృద్ధి చెందాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగకల్పన చేయాలన్నా కూటమి ప్రభుత్వానికే సాధ్యమని ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. ఐదేళ్ల పాలన చేసిన జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని జడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ విమర్శించారు. పోలవరం కారణంగా తాము నష్టపోతున్నామని తెలిసి రాష్ట్రాభివృద్ధికి త్యాగం చేసిన పోలవరం నిర్వాసితులు త్యాగధనులని కలెక్టర్ వెట్రిసెల్వి కొనియాడారు. ఏ ఒక్క నిర్వాసితులకు అన్యాయం జరగకుండా ప్రతీ ఒక్కరికి పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్ ప్రశాంతి, పోలవరం అడ్మినిస్ట్రేటర్ అభిషేక్, జేసీ అభిషేక్‌గౌడ, ఆర్డీవో రమణ, వేలేరుపాడు, కుక్కునూరు మండలాల టీడీపీ అధ్యక్షులు అమరవరపు అశోక్, ములిశెట్టి నాగు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వాసితులకు చెక్కుల పంపిణీ చేశారు. నిర్వాసితులను ఆదుకుంటున్న ప్రధాని, సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.

4న ఆగిరిపల్లి మండల సర్వసభ్య సమావేశం

ఆగిరిపల్లి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఆగిరిపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 4న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బి.భార్గవి తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షురాలు గోళ్ళ అనూష అధ్యక్ష తన మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు మండల పరిషత్తు కార్యాలయంలో సమావేశం జరుగుతుందని, సమా వేశానికి సర్పంచ్‌లు, మండల ప్రాదే శిక నియోజకవర్గం సభ్యులు హాజరు కావాలని కోరారు. అధికారులు వారి శాఖలకు సంబంధించిన సమగ్ర సమాచారంతో రావాలన్నారు.

బాధితులకు ఆర్థిక సాయం

ఆగిరిపల్లి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): తుఫాన్ నిర్వాసితులకు ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయాన్ని శనివారం 218 మందికి అందజేసినట్లు తహసీల్దార్ పిఎస్వి ప్రసాద్, ఎంపీడీవో భార్గవి తెలిపారు. పునరావాస కేంద్రాలకు వచ్చిన వ్యక్తికి రూ.1000లు, ఒక కుటుంబంలో ఇరువురికి రూ.2000, ముగ్గురికి పైగా ఉన్నవారికి రూ.3000 చొప్పున సగ్గురు గ్రామంలో 44 మందికి, కొత్త ఈదరలో 61 మందికి, ఆగిరిపల్లి లో 113 మందికి గాను మొత్తం 1,84,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు వేణు, మడుపల్లి గోపాల్, కొల్లిపర సాంబశివరావు, నలజాల హరిబాబు, పామర్తి నరసింహరావు, బెజవాడ శ్రీనివాసరావు, బాబు, మోర్ల నాగరాజు, యండూరి ప్రణీత్, ముల్లంగి శ్రవణ్‌కుమార్, బెక్కం వెంకట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డైట్ లెక్చరర్ నియామకాల దరఖాస్తుకు రేపు తుది గడువు

ఏలూరు అర్బన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : దూబచర్లలోని ప్రభుత్వ జిల్లావిద్యాశిక్షణ సంస్థ(డైట్) లో వివిధ విభాగాల్లో ఖాళీగావున్న 4 సీనియర్ లెక్చ రర్లు, 9 లెక్చరర్ల పోస్టులను రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా డిప్యూటేషన్‌పై భర్తీచేసేందుకు ఉమ్మడి పశ్చిమ గోదావరిజిల్లాలోని ఇన్‌సర్వీస్ స్కూల్ అసిస్టెంట్లు దరఖాస్తుచేసుకునే గడువును ఈ నెల 3వ తేదీవరకు పొడిగించినట్లు డైట్ ప్రిన్సిపాల్ ఎం.కమలకుమారి ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తును ఏలూరు డీఈవో వెబ్‌సైట్‌నుంచి డౌన్‌లోడ్‌చేసుకుని, పూర్తిచేసినతర్వాత లీప్ యాప్‌లో సమర్పించాల్సి ఉంటుందన్నారు. వివరాలకు డైట్ లెక్చరర్ లక్ష్మీ నారాయణను 99122 77177లో సంప్రదించాలన్నారు.

ఒకరి అదృశ్యం



నున్న ఏసుబాబు

కలిదిండి, నవంబరు 1 (ఆంధ్ర జ్యోతి): ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన సానారుద్రవరంలో జరిగింది. గ్రామానికి చెందిన నున్న ఏసుబాబు (49) అక్టోబరు 12న శ్రీశైలం వెళ్లి వస్తానని ఇంటి నుంచి బయలుదేరి వెళ్లాడు. ఇప్పటి వరకు ఇంటికి రాకపోవటంతో అతని కోసం బంధువులు, స్నేహితులు గాలించగా ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో భార్య ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



షష్టి ఉత్సవాలకు రాట ప్రతిష్ఠ

ముదినేపల్లి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): సింగరాయపాలెం - చేవూరుపాలెం సెంటర్‌లోని శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్న షష్టి కల్యాణోత్సవాలకు దేవదాయ, ధర్మదాయ శాఖ అధికారులు శ్రీకారం చుట్టారు. శనివారం ఆలయం వద్ద ఆలయ అసిస్టెంట్ కమిషనర్ రుద్రరాజు గంగా శ్రీదేవి పూజలు నిర్వహించిన అనంతరం టీడీపీ మండల అధ్యక్షుడు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి, నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, శ్రీహరిపురం సర్పంచ్ విశ్వేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి బొంగు రవికుమార్, గుడివాడ వేణు, బీజేపీ జిల్లా కో-కన్వీనర్ కోటప్రోలు కృష్ణారావు, జనసేన మండల కన్వీనర్ వీరంకి వెంకటేశ్వరరావు, జిల్లా సంయుక్త కార్యదర్శి నానాజీ తదితరులు రాట ప్రతిష్ఠ నిర్వహించారు. అర్చకులు తోలేటి వీరభద్ర శర్మ, రుద్రపాక బాలగంగాధర్ తిలక్ పూజలు నిర్వహించారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

ముసునూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రుచికరంగా ఉండే నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఎంఈవో బీవీఎస్ సుబ్బా రావు అన్నారు. శనివారం రమణక్కపేట పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో మరుగుదొడ్లు, తాగునీటి ట్యాంకులు, పరిసరాల్లో పారిశుధ్యంతోపాటు రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ పాటించాలని, ఎటువంటి అవకతవకలకు పాల్పడినా ఏజన్సీలను రద్దు చేస్తామని హెచ్చరించారు.



వ్యాఘ్ర లక్ష్మీనరసింహ స్వామికి పూజలు

ఏకాదశి పూజలు.. సత్య వ్రతాలు



పెద్దింటి అమ్మవారి మాలధారణ



రఘునాథస్వామి ఆలయంలో సత్య వ్రతాలు



రాజలింగేశ్వరస్వామికి ప్రత్యేక అలంకారం

ఆగిరిపల్లి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామికి అర్చకులు వేదాంతం శేషబాబు, అనంతకృష్ణ అష్టోత్తర శత రజత తులసీ దళార్చన నిర్వహించారు. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్స వాలలో భాగంగా రెండో రోజైన శనివారం ఉదయం ధృవమూర్తికి విశేష అలంకరణ, తులసీ దళార్చన నిర్వహించారు. ఉభయ దాతలుగా ఏలూరుకి చెందిన కలువల్లి రామచంద్రశర్మ దంపతులు, గన్నవరానికి చెందిన కాసరనేని ఫణీంద్ర, వింత శ్రీనివాస్‌రెడ్డి, జాలిపర్తి శేషగిరిరావు, బోయపాటి కోటేశ్వరరావు, సామల వెంకట సుబ్బారావు, మొవ్వ వెంకట్రావు తదితరులు సతీసమేతంగా పూజల్లో పాల్గొన్నారు.

కలిదిండి: కలిదిండిలో రాజలింగేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు, భక్తులు కార్తీక ఏకాదశి పూజలు శనివారం వైభవంగా నిర్వహించారు. సహస్ర దీపాలను వెలిగించారు. కోరుకొల్లు సోమేశ్వరస్వామి, పెదలంక నాగేశ్వరస్వామి, పాతాళ భోగేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు.

పెద్దింటమ్మ మాలధారణ

కైకలూరు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): కొల్లేటికోట శ్రీపెద్దింటి అమ్మవారి దీక్షను 46 మంది భక్తులు చేపట్టారు. శనివారం ఆలయంలో ప్రధాన అర్చకులు పేటేటి పరమేశ్వరశర్మ ఆధ్వర్యంలో మాలధారణను భక్తులు స్వీకరించారు. వచ్చే నెల 15వ తేదీ వరకు మాలధారణ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి విశేషపూజలను నిర్వ హించారు. కొల్లేరు లంక గ్రామాల నుంచి భక్తులు పెద్దఎత్తున మాలాధారణ చేపట్టారు. ఈవో శ్రీనివాస్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సామూహిక సత్య వ్రతాలు

నూజివీడు టౌన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): నూజివీడు మండలం గొల్లపల్లి రఘునాథస్వామి దేవస్థానంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. దేవదాయ, ధర్మదాయశాఖ ఆధ్వర్యంలో రఘునాథస్వామి ఆలయ చైర్మన్ వరుగు నీలిమ, ఈవో ఎన్.సతీష్ ఆధ్వర్యంలో వ్రతాలను నిర్వహించగా భారీ సంఖ్యలో భక్తులు వ్రతాలను ఆచరించారు.

ముదినేపల్లి: సింగరాయపాలెం - చేవూరు పాలెం సెంటరులోని శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీక ఏకాదశి సందర్భంగా శనివారం దేవదాయశాఖ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అసిస్టెంట్ కమిషనర్ ఆర్. గంగా శ్రీదేవి ఆధ్వర్యంలో అర్చకులు గూడూరు శివరామకృష్ణ, తోలేటి వీరభద్ర శర్మ నిర్వహించిన ఈ వ్రతాల్లో సుమారు 60 మంది దంపతులు పాల్గొన్నారు.

●కోమర్రు పాండురంగ స్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణం జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షుడు s రాంబాబు ఆధ్వర్యంలో అర్చకుడు ఐలూరి చంద్రశేఖర్ పాండుగస్వామి కల్యాణాన్ని జరిపించారు. అనంతరం అన్న సమారాధాన నిర్వహించారు.